


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 14, జూన్ 2023 16 పేజీలు



# బీజేపీ.. ప్లాన్-బి

- తిరిగి దేశం గూటికి చేర్చేలా చర్చలు
- పచ్చదండును పరిపుష్టం చేసే యోచనలో కమలం నేతలు
- అధికార పార్టీ అసంతృప్తి నేతలతో గరికపాటి రాయభారాలు
- ఖమ్మంలో అమిత్‌షా సభ ఏర్పాటుతో స్పష్టమైన సంకేతాలు
- పవన్ వారాహి యాత్రకూ ప్రయత్నాలు

## టీడీపీ మాజీలతో మంతనాలు

కమలం పార్టీ ఖమ్మం వేదికగా తెలంగాణలో ప్లాన్-బి అమలు చేయబోతుందా? తాము బలహీనంగా ఉన్న చోట టీడీపీని బలోపేతం చేసే బాధ్యతను బీజేపీ తన భుజస్కందాలపై వేసుకోబోతోందా? పొంగులేటి ద్వారా రెడ్డి సామాజికవర్గ నేతలను కూడగట్టే ప్లాన్ విఫలమవడంతో కొత్త వ్యూహాన్ని అమలు చేయబోతుందా?ఈ ప్రశ్నలన్నింటికీ అవుననే సమాధానమే వస్తోంది. రానున్నఎన్నికల్లో కాషాయం, పచ్చజెండాలు కలిసి పోటీ చేయడం దాదాపుగా ఖరారైన నేపథ్యంలో టిడిపి మాజీలతో బీజేపీ అధిష్టానం చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. టిడిపిని తిరిగి బలోపేతం చేయడం ద్వారా స్వామి కార్యం స్వకార్యం నెరవేర్చుకునేలా ఇరు పార్టీలు అడుగులు వేస్తుండగా ఖమ్మంలో నిర్వహించబోతున్న అమిత్‌షా సభ పొత్తు పొడుపుకు నాంది పలకబోతోంది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

2 లో..



# నేడే ప్రకటన

## ఖమ్మం నుండే పొంగులేటి పోటీ

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

కాంగ్రెస్ పార్టీలో చేరికపై మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ వేదికగా బుధవారం కీలక ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది. ఒక వేళ నేటి ప్రెస్‌మీట్ వాయిదా పడిన పక్షంలో ఈ నెల 16న పొంగులేటి మీడియా ముందుకు రానున్నారు. అదలా ఉండగా పొంగులేటి పోటీ చేయబోయే స్థానంపై కూడా పార్టీలో ఒక క్లారిటీ వచ్చినట్లు తెలుస్తోంది. ఆయన ఖమ్మం అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేయడం దాదాపుగా ఖరారైనట్లు సమాచారం.



16లో...

## బాలకార్మిక నిర్మూలన అందరి సామాజిక బాధ్యత

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్




## మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పినపాక నియోజకవర్గం మహిళా సంక్షేమం దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా

16లో...



# బీజేపీ ప్లాన్ - బి

(మొదటి పేజీ తరువాయి..)

బీజేపీని ఊరిస్తూ ఉడికిస్తూ వచ్చిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హస్తం పార్టీతో దోస్తీ కట్టడంతో కమలం పార్టీ ఒకింత కంగుతిన్న విషయం విధితమే. పొంగులేటి ఎపిసోడ్ నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న బీజేపీ నేతల్లో నైరాశ్యాన్ని పారదోలేలా ప్లాన్-బి అమలుకు చకచకా పావులు కదుపుతోంది. తన కాళ్ళపై తాను నిలబడేలా ఓ వైపు క్షేత్రస్థాయి నుండి పార్టీ నిర్మాణానికి కృషి చేస్తూనే మరో వైపు తాత్కాలిక అవసరాల రీత్యా ఎన్నికలే లక్ష్యంగా పచ్చజెండాను పరిపుష్టం చేసే బాధ్యతను బీజేపీ తన భుజస్కందాలపై వేసుకుంది. పట్టుమని 10 గ్రామ పంచాయతీలు కూడా గెలవలేని ఉమ్మడి ఖమ్మం జిల్లా వేదికగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బహిరంగ సభ నిర్వహించబోతుండటం కూడా ప్లాన్-బిలో భాగమేనని తెలుస్తోంది. ఖమ్మం జిల్లాలో గతంలో ఓ వెలుగు వెలిగిన టిడిపికి ఊతమిస్తే తిరిగి ఆ పార్టీ ఊపిరి పోసుకునే అవకాశాలు మెండుగా ఉన్న నేపథ్యంలో ఖమ్మం నుండే కమలం పార్టీ ఈ వ్యూహాల అమలుకు పచ్చజెండా ఊపబోతున్నట్లు తెలుస్తోంది. ఖమ్మంతో పాటు బీజేపీ బలహీనంగా ఉన్న జిల్లాల్లో ఎన్నికల లోపు బలపడడం సాధ్యం కాదని గుర్తించిన ఆ పార్టీ తెలుగుదేశం పార్టీ బలపడటానికి అవకాశం ఉన్న ప్రాంతాలపై దృష్టి పెట్టినట్లు సమాచారం. టిడిపికి కావాల్సిన రాజకీయ, ఆర్థికపరమైన అవసరాలను తీర్చడం ద్వారా ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపడం ఒక భాగం కాగా, ప్రస్తుతం అధికార పార్టీలో ఉన్న మాజీ దేశం నేతలతో కూడా మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. ప్రధానంగా అధికార బీఆర్ఎస్‌లో అసంతృప్తులుగా ఉన్న టిడిపి మాజీ నేతలతో ఆ పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్‌రావు చర్చలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ టిక్కెట్లు కోల్పేయే నేతలను కూడా ఈ జాబితాలో చేర్చినట్లు సమాచారం. ముఖ్యంగా యువతను కూడా ఆకర్షించే క్రమంలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర కూడా తెలంగాణ చుట్టేలా ప్లాన్ చేస్తుండగా అందుకు తాను కూడా సిద్ధమే అన్నట్లు మంగళవారం తెలంగాణ జనసేన నేతలతో పవన్‌కళ్యాణ్ స్పష్టమైన సంకేతాలిచ్చారు. అదే జరిగితే పవన్ యాత్ర కూడా ఖమ్మం నుండే ఆరంభమయ్యే అవకాశాలు లేకపోలేదు. అయితే ఖమ్మం జిల్లాలో ఇప్పటికే టిడిపికి క్యాడర్, అభిమానులు బలంగా ఉందనడానికి గత ఏడాది ఖమ్మంలో చంద్రబాబు నిర్వహించిన సభ నిదర్శనం కాగా బలమైన నాయకత్వ లోపం మాత్రం ఆ పార్టీని వేదిస్తోంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఆశిస్తున్నట్లు ప్లాన్-బి అమలైతే గతంలో టిడిపిని వీడి ప్రస్తుతం బీఆర్ఎస్‌లో తలపండిన నేతలుగా ఉన్న సీనియర్లు స్వగృహ ప్రవేశం చేసే అవకాశాలు లేకపోలేదు. మరోవైపు మరో ఆరు నెలల్లో జరగబోయే ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారగా రాజకీయ సమీకరణాల నేపథ్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల టిక్కెట్లు ఆశిస్తున్న ఆశావాహులకు నిరాశే మిగలబోతోంది. ప్రజలతో మంచి సంబంధాలు ఉండి బీఆర్ఎస్, కాంగ్రెస్‌లో టిక్కెట్లు లభించని అసంతృప్త నేతలపై కూడా భారీగానే ఆశలు పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. ఏదేమైనప్పటికీ బీజేపీ ప్లాన్ -బి అమలైతే అటు బీజేపీ, టీడీపీలకు జరగబోయే లబ్ది మాట ఎలా ఉన్నా ప్రజా వ్యతిరేక ఓటు చీలడం ద్వారా అటు కాంగ్రెస్, టిడిపి మాజీలు పార్టీని వీడితే ఇటు బీఆర్ఎస్ పార్టీలకు మాత్రం భారీ నష్టమే వాటిల్లే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.




## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పొదెం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త: భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం రూ.3,68,000 విలువ గల 16 సిఎంఆర్ఎఫ్ చెక్కులను భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్‌రెడ్డి, బలుసు నాగ సతీష్, బైరెడ్డి సీతారామారావు, సబ్బారావు, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరెల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, సిద్ది గణేష్, కొత్త శ్రీనివాస్, బలభద్రి మణికంఠ, తోకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణపై ప్రజాభిప్రాయం

**-సీతమ్మసాగర్ భూ నిర్వాసితులతో రెవెన్యూ అధికారుల సమావేశం**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : సీతమ్మప్రాజెక్టు భూ నిర్వాసితులతో దుమ్ముగూడెం తహసిల్దార్ మణిధర్ మంగళవారం పర్ణశాలలో ప్రజాభిప్రాయ సేకరణ కోసం సమావేశం నిర్వహించారు. మంగళవారం జరిగిన పెసా గ్రామసభలో భూ నిర్వాసిత రైతాంగంతో తహసిల్దార్ మాట్లాడుతూ .. మొదటి విడత సర్వేలో భూములు కోల్పోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని ఎవరికైనా అవకతవకలు పెండింగ్ సమస్యలు ఉంటే సమావేశం దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రెండవ విడత భూ సర్వేలో భాగంగా భూమి కోల్పోతున్న రైతులకు భూమి ఇవ్వాలని, ఎకరానికి నష్టపరిహారాన్ని రూ.30లక్షలకు పెంచాలని పలువురు రైతాంగం తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్ళారు. రెండవ విడత సర్వేలో భూములు కోల్పోతున్న రైతాంగం సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని తహసిల్దార్‌కు వినతిపత్రం అందించేలోగే తహసిల్దార్ సమావేశం నుండి వెళ్ళిపోయారని రైతాంగం ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మీ, ఉపసర్పంచ్ ఖాదర్‌బాబు, పీసా కమిటీ సభ్యులు వాగే రాజేశ్వరి, పీసా మొబలైజర్ రామలక్ష్మీ, వాగే అల్లేష్, ఆకుల కృష్ణార్జునరావు, లక్ష్మీపతి రావు, పుల్లారావు, రాము పాల్గొన్నారు.



## రూ.2కోట్లతో పరారైన ప్రయివేటు పత్తి వ్యాపారి

**లబోదిబోమంటున్న రైతులు, అప్పులు ఇచ్చిన బాధితులు**

**న్యాయం కోసం బస్టాండ్ వద్ద ధర్నా..**

చిట్యాల, జూన్ 13, ప్రభాతవార్త మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన ప్రయివేటు పత్తి వ్యాపారి సురాబు శంకర్ రావు రూ.2కోట్లతో పరారైనట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. గత వారం రోజులుగా శంకర్ రావు ఇంటికి తాళం వేసి ఉండడంతో అనుమానం వచ్చిన బాధిత రైతులు ఇంటికి వెళ్లి చూసే సరికి ఖాళీ చేసిన ఇల్లు దర్శనమిచ్చిందని, ఆచూకీ కోసం ఆరా తీస్తే అడ్రస్ గల్లంతు అయ్యిందని వాపోయారు. శంకర్ రావు ఆచూకీ కనుగొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జూకల్ బస్టాండ్ వద్ద ధర్నా రాస్తారోకో చేపట్టారు. వివరాల్లోకి వెళితే..జూకల్ గ్రామానికి చెందిన సురాబు శంకర్ రావు అనే ప్రయివేటు వ్యాపారి రైతుల వద్ద వాయిదాల పద్ధతిలో పత్తి కొనుగోళ్లు చేపట్టేవాడని గ్రామస్తులు, రైతులు తెలిపారు. పత్తి కొనుగోళ్లతో పాటు రేషన్ బియ్యాన్ని అక్రమ వ్యాపారం సైతం చేస్తూ గ్రామంలో చాలా మంది వద్ద అప్పులు తీసుకున్నట్లు తెలిపారు. అప్పులు, కొనుగోలు చేసిన పత్తికి నెల రోజుల్లో డబ్బులు చెల్లిస్తానని నమ్మబలికి రైతుల వద్ద పత్తి, ప్రయివేటు అప్పులు రూ.2కోట్ల వరకు చేశాడని తెలిపారు. అయితే పత్తి వ్యాపారంలో మార్కెట్ ధర కంటే అదనంగా క్వింటాల్‌కు వేయి ధర పెట్టి వందల మంది రైతుల వద్ద పత్తి కొనుగోలు చేసి ఉన్న ఫలంగా శంకర్ రావు ఉడాయించడని బాధిత రైతులు, అప్పులు ఇచ్చిన బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామ బస్టాండ్ వద్ద ధర్నా, రాస్తారోకో చేపట్టారు. శంకర్‌రావును పట్టుకొని తమకు రావాలసిన డబ్బులు ఇప్పించాలని భీష్మించుకు కూర్చున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ షా ఖాన్ రంగ ప్రవేశం చేసి ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. బాధితులు ససేమిర అనడంతో, నిందితున్ని పట్టుకొని బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటలను అక్రమ వడ్డీ వ్యాపారస్తుడికి అమ్మి మోసపోయామని, తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

## బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రవికుమార్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలో బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికి కార్యకర్తలంతా కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇర్ప రవికుమార్‌దొర కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ గ్రామంలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశం కంచర్ల సింహాద్రి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆగా ముఖ్యఅతిధిగా పాల్గొన్న రవికుమార్ మాట్లాడుతూ .. బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరుతుందని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు అభివృద్ధి చెందాలంటే బహుజన సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే ఆవశ్యకతను ప్రజలకు వివరించాలని ఆయన తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో మాయవతి చేసిన అభివృద్ధి తెలంగాణలో ఆర్.ఎస్.ప్రవీణ్ నాయకత్వంలో బీఎస్పీ పార్టీ చెందుతున్న అభివృద్దిని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గాడిద దామోదర్‌రావు, కేసుపాక కృష్ణ, శేషవతారం, సోందె వెంకటరాజు, కొప్పుల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## గణపురంలో మట్టి దందా..!

గణపురం, జూన్ 13, ప్రభాతవార్త గణపురం మడలంలో మట్టి మాఫియా రోజు రోజుకు పెట్రేగిపోతుంది. పగలు, రాత్రి తేడా లేకుండా ట్రాక్టర్లతో మిషనరీలు(జేసీబిలు) సహాయంతో యధేచ్ఛగా మట్టిని ప్రయివేటు వెంచర్‌లకు తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. ఈతంతు అంతా సంబంధిత అధికారుల అందరికీ తెలిసినా కానీ వాటిపై చర్యలు చేపట్టకపోవడంతో అధికారులకు మామూళ్ళ మత్తులో మునిగి పోతున్నారంటూ మండల ప్రజలు జుగుప్స వ్యక్తం చేస్తున్నారు. గణపురం మండలంలో మొత్తం 10జేసీబీలతో చెరువులు కుంటలలో ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నా అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడడం లేదంటే వారి విధులు ఎలా నిర్వర్తిస్తున్నారె ఇట్టే అర్థం చేసుకోవచ్చు. పట్టపగలు అక్రమ మట్టి రవాణా జరుగుతుంటే చోద్యం చూడడం ఏంటని జనం ముక్కున వేలేసుకుంటున్నారు. ఇట్టి విషయమై స్థానిక తహశీల్దార్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీని ఎలాంటి స్పందన కనిపించడం లేదని పలువురు చర్చించుకోవడం గమనార్హం.

# మహిళా సంక్షేమానికి పాటుపడిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్





నిడమనూరు, జూన్ 13 ప్రభాతవార్త

మహిళా సంక్షేమానికి పాటుపడిన ఏకైక ముఖ్య మంత్రి కెసిఆర్ అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవాన్ని ప్రభుత్వం తరపున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతి థులుగా ఎమ్మెల్యే భగత్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందం నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ కుష్బూగుప్తాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్‌కమార్ మాట్లాడుతూ గత పాలకులు మహిళలను వంటింటికే పరిమితం చేయగా ప్రస్తుతం సీఎం కెసిఆర్ నేతృత్వంలో అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో పాటు సమానంగా రాణించడం జరుగుతుందన్నారు. సీఎం కెసిఆర్ మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. ఆడబిడ్డ పెళ్లికి సహాయం, పుట్టిన బిడ్డను ఇంటి చేర్చే వరకు దేశంలో మహిళలకు ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పథకాలు అమలవుతున్నాయన్నారు. మహిళలు తలుచు కుంటే సాధించలేనిది ఏదీ లేదని, నేల మీద నుండి అంతరిక్షంలోకి వెళ్లే దాక మహిళలదే ఆధిపత్యం నడుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరుస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం అంద జేస్తుందన్నారు. మహిళలను ఇబ్బందిపెడితే ఉపేక్షించేది లేదని, ఎంతటి వారిపైనైనా కఠిన చర్యలు తీసుకునేలా సీఎం కెసిఆర్ ప్రత్యేక చట్టాలను తీసుకు వచ్చారని, మహిళా సంక్షేమానికి సీఎం కెసిఆర్ పెద్దపీట వేశారన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలను వారు ఘనంగా సన్మానించారు. డ్వాక్రా మహిళలకు రూ. 22.24 కోట్ల విలువ చేసే చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు. ఈ కార్య క్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపిపి బొల్లం జయమ్మ, హాలియా మున్సి పాలిటీ చైర్మన్ వెంపటి పార్వతమ్మ, డిఆర్‌డివో పిడి కాళిందిని, సీడీపీవో పద్మావతి, ఏపీఎం నరసింహ, రాజకుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, తహసీల్దార్ ప్రమీల, వైస్ ఎంపీపీ మాలె అరుణ, కేశ శంకర్, జాల పావయ్య, మేరెడ్డి వెంకటరమణ, కళావతి, శ్రీలత, మాధవి, అల్లం శ్రీను, సుగుణ, సైదాబేగం, నాగమని, సువర్ణ, స్వాతి, రాజేశ్వరి, పద్మ, వివిధ మండలాల మహిళా సంఘాల సభ్యులు, మండల అధ్యక్షులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా సంక్షేమ దినోత్సవం



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందిన మహిళలు సంతోషంగా జీవిస్తున్నారని నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో లక్ష్మి గార్డెన్‌లో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా మహిళా, శిశు, వయో వృద్ధుల, దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ నియోజకవర్గంలో మహిళాసంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర పాలకుల చేతిలో మన ప్రాంత కరువు కాటకాలతో అల్లాడిందని అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర వచ్చేనే మన రాష్ట్రం బాగుంటుందని భావించిన ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నాటి ఉద్యమ నాయకుడు కె. చంద్రశేఖర్ రావు సారథ్యంలో ఢిల్లీ పెద్దల మెడలు వంచి తెలంగాణ సాధించు కున్నాం అని తెలిపారు. గతంలో ఆడపిల్లలు పుడితే పురిట్లోనే చంపేవారని ఆడపిల్ల ఇంటికి భారం అవుతుందని పెంచి పెద్ద చేసి కట్న కానుకలు ఇచ్చి పెళ్ళిళ్ల చేయవలసి వస్తుందనే ఉద్దేశంతో పురిట్లోనే చంపే వారన్నారు. కానీ మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆడపిల్ల మహాలక్ష్మి అని భావించి పెండ్లికి భారం కాకుండా పేద కుటుంబాలకు చెందిన పెండ్లిడుకు వచ్చిన వారందరికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. కేసిఆర్ కిట్టు అందజేసి ఆడపిల్ల పుడితే రూ. 13వేలు, మగ బిడ్డ పుడితే రూ. 12వేలు అందజేస్తున్నమని అన్నారు. ఐకెపి సెంటర్ల ద్వారా మహిళలకు సరైన గుర్తింపుని ఇచ్చామన్నారు. మహిళలు ప్రైవేట్ ఆసుపత్రులకు పోయి డబ్బులు వృదా చేసుకోకుండా అన్ని రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ప్రభుత్వ వైద్యశాలలోనే చేస్తున్నామన ఆ సౌకర్యాన్ని వినియోగించుకొని మహిళలు ఆరోగ్యవంతులుగా జీవిస్తున్నారని ఆయన అన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఇచ్చాము. స్థలం ఉంటే ఇల్లు కట్టుకోవడానికి మూడులక్షలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. గతంలో పెన్షన్ 200లు ఉంటే మన ప్రభుత్వం వచ్చాక వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులకు 2016 ఇస్తున్నామని, అదేవిధంగా వికలాంగులకు రూ. 3016లు ఉంటే ఇటీవలే రూ. 4016లు ప్రభుత్వం పెంచుతున్నట్లు ప్రకటించిందని ఆయన అన్నారు. మహిళా



సంఘాలకు ఆర్థిక సహాయం, చెక్కులను పంపిణీ చేశారు. వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలకు మెమొంటో శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్ళను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మహిళా, శిశు, వయో వృద్ధులు, దివ్యాంగుల శాఖ అధికారిణి కృష్ణవేణి, ఉద్యాన శాఖ అధికారిణి సంగీత లక్ష్మి, ఎంపిపిలు విజయలక్ష్మి, సుమన్, కరీంపాషా, జెడ్పి టిసి ఉంగూరి లక్ష్మయ్య, కౌన్సిలర్లు, యమా కవిత, ఎడ్ల శ్రీను, పూజిత, శ్రీనివాసు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభకు భారీగా తరలరండి

నడిగూడెం, జూన్ 13 ప్రభాతవార్త

ఈ నెల 15న ఖమ్మంలో జరిగే బిజెపి సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా బిజెపి వాణిజ్య సెల్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా సభకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో బిజెపికి ఆదరణ పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బిజెపి అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందన్నారు.

# నేరాలు-దారుణాలు

## సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన ముస్తఫా



తల్లాడ, జూన్ 13, ప్రభాతవార్త

నాలుగు సంవత్సరాల పాటు బ్యాంక్‌లో హెడ్ మెస్సెంజర్‌గా విధులు నిర్వర్తించి, బదిలీపై వెళుతున్న షేక్ ముస్తఫా బదిలీ బాధాకరం అని మేనేజర్ షేక్ ఇబ్రహీం అన్నారు. బదిలీ అయిన సందర్భంగా సిబ్బంది సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల పాటు సమర్ధవంతంగా విధులు నిర్వర్తించి అటు సిబ్బంది, ఇటు ఖాతాదారుల మన్ననలను పొందారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముస్తఫా మాట్లాడుతూ సిబ్బంది సహకారం, ఖాతాదారుల ప్రోత్సాహం వల్లే తాను విధులు నిర్వర్తించానని, తనకు సహకరించిన వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ మేనేజర్ ప్రియాంక, క్యాషియర్ బోడా బద్రునాయక్, వెంకటేష్, బాలు, మగ్బుల్ పాషా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**ముస్తఫాను సన్మానించిన వైరా జట్పీటిసి..**

హెడ్ మెస్సెంజర్‌గా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వెళ్ళిన ముస్తఫాను వైరా జట్పీటిసి నంబూరి కనకదుర్గ ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్‌బాలికపై అఘాయిత్య యత్నం

### -ఇరువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
### -పోక్సో, ఎస్సీఎస్టీ అట్రాసిటీ కింద కేసునమోదు

మధిర, జూన్13 ప్రభాతవార్త

ఇంట్లో ఒంటరిగా ఉన్న మైనర్‌బాలికను మద్యం మత్తులో అఘాయిత్యానికి పాల్పడేందుకు ఇరువురు యువకులు యత్నించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని సిద్దినేనిగూడెం గ్రామంలో జరిగిన సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలోని కెసిఆర్ కాలనీలో నివాసముండే మైనర్(17)కు తండ్రి ఆటోడ్రైవర్‌గా జీవనం సాగిస్తుండగా, సోమవారం రాత్రి ఇంట్లో ఉన్న సదరు బాలిక ఇంటిపైన నిద్రించేందుకు ఉపక్రమించింది. ఈసమయంలో సిద్దినేనిగూడెం గ్రామానికే చెందిన అన్నెంరమేష్ యువకుని ఇంటికి తరచుగా వచ్చే మాటూరుపేటకు చెందిన మరో వ్యక్తి పాత నేరస్తుడైన శీలందుర్గారెడ్డి, సోమవారం రాత్రి కూడా కాలనీకి వచ్చాడు. ఇరువురు మద్యం సేవించిన తరువాత బాలిక ఒంటరిగా ఉన్నదన్న విషయాన్ని తెలుసుకున్న ఇరువురు ఇంటిపైన నిద్రపోతున్న బాలిక వద్దకు వచ్చి నోటిని మూసి అమ్మాయిని అత్యాచారయత్నం చేసే ప్రయత్నం చేయడంతో బాలిక కేకలు వేసింది. బాలిక కేకలు విన్న స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువురు యువకులకు దేహశుద్దిచేసి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనాస్థలానికి చేరుకున్న మధిరరూరల్ ఎస్ఐ కె.శ్రీధర్ విచారణ నిర్వహించారు. నిందితులను అదుపులోకి తీసుకుని, మైనర్‌బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన శీలందుర్గారెడ్డి, అతనికి సహకరించిన అన్నెంరమేష్‌లపై పోక్సోయాక్ట్(8)తో పాటు ఎస్సీఎస్టీ అట్రాసిటి చట్టం కింద కేసునమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## కొత్తపేట దయాకర్‌రెడ్డి మృతి బాధాకరం

కోదాడ రూరల్, జూన్ 13 ప్రభాతవార్త

కొత్తపేట దయాకర్‌రెడ్డి మృతి చాలా బాధాకరమని కోదాడ నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్ తెలిపారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సీనియర్ నాయకులు కొల్లు నర్సయ్యతో కలిసి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట దయాకర్‌రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పార్టీకి ఎంతో సేవ చేశారన్నారు. ప్రజాదరణ పొందిన నాయకుడు మంచి మనసున్న నాయకుడిని కోల్పోవడం ఎప్పటికీ మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బయ్యా నారాయణ, సాతులూరు గురవయ్య, గుండు నాగేశ్వరరావు, వివేకానంద్, నాగిరెడ్డి, వెంకటరెడ్డి, గౌని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసిన గ్రామదేవత శ్రీముత్యాలమ్మ వారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నూతన పట్టువస్త్రములు, పూలమాలలతో అలంకరించి డబ్బువాయిద్యాలు, మేళతాళాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఆవరణలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సమస్యలతో స్వాగతం పలికిన ప్రభుత్వ పాఠశాలలు

**జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.భూపేందర్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యను నీరు కార్చే విధంగా వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కమిటీ హెచ్చరించింది. విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే రాష్ట్రంలో విద్యార్థులు నూతన ఉత్తేజం తోటి పాఠశాలలకు వస్తున్నారు. కానీ విద్యార్థులు రాగానే పాఠశాలలు మాత్రం చంద్రవంతరంగా సమస్యలతో నిండిపోయి ఉన్నాయని, వాటిని పరిష్కారం చేయకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని, కనీసం ప్రభుత్వం పాఠశాలలను శుభ్రం చేయకుండా మౌళిక సదుపాయాలు కల్పించకుండా విద్యార్థులు తెరిచి విద్యార్థులను చెత్తలోనే కూర్చోబెడుతున్నారని, విరిగిన చెట్లను కూలిన గోడల మధ్య విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారని అన్నారు. వారికి సరైన వసతులు కల్పించకుండా విద్యాబోధనలు నేర్పడం అంటే వాటిని వారిని చదువుల నుండి దూరం చేయడమేనని అన్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని విద్యార్థులకు అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు పాఠశాలల పరిశుభ్రత కార్యక్రమాన్ని కూడా జిల్లా వ్యాప్తంగా చేపట్టాలని అన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## రామయ్య సేవలో ఈ టీవీ ఢీ 10 షో టైటిల్ విన్నర్ చిట్టి మాస్టర్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఈ టీవీ ఛాన్‌లో ప్రసారమయ్యే ఢీ -10 నృత్యప్రదర్శన టైటిల్ విన్నర్ చిన్న మాస్టర్ దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. చిట్టీమాస్టర్ బృందం అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వేదపండితులు దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.



# కన్నకొడుకుతో కలిసి భర్తను హతమార్చిన భార్య

**-భార్య అక్రమసంబంధం..**

**జల్సాలతో కుమారుడు**

**-విలేకరుల సమావేశంలో సీఐ నాగరాజు వెల్లడి**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

చెడు వ్యసనాలకు అలవాటుపడిన కొడుకు, వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్న భార్య వెరసి జల్సాలకు అడ్డువస్తున్నారనే నెపంతో తన కన్నకొడుకుతో కలిసి భర్తను హతమార్చిన సంఘటన బూర్గంపహాడ్ మండలం సారపాకలో 9న వెలుగుచూసిన విషయం విధితమే. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారించగా భార్య, కొడుకే హత్య చేసినట్లుగా నిర్ధారించి కేసును ఛేదించారు. ఈ విషయమై స్థానిక పోలీసు స్టేషన్‌లో పాల్వంచ సిఐ నాగరాజు విలేకరులకు కేసు వివరాలను వివరించారు. సారపాక గ్రామానికి చెందిన సయ్యద్ రఫీ, ఐటీసీ పీఎస్ పీడీలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అతని భార్య సయ్యద్ జీనత్ పర్వీన్‌కు కుమారుడు, కుమార్తె ఉన్నారు.



అయితే కుమారుడు సయ్యద్ రిషిద్(మైనర్ బాలుడు) 9వ తరగతి చదివి చెడు వ్యసనాలకు బానిసై తండ్రి మందలిస్తున్నా లెక్కచేయకుండా జులాయిగా తిరిగేవాడు. దీంతో రఫీ కొడుకును ఒకరోజు కొట్టి మందలించగా తండ్రిపై పగపెంచుకున్నాడు. ఇదిలా ఉండగా ఆరు నెలల క్రితం మండలంలోని నకిరిపేట గ్రామస్థుడు కొర్రా జంపన్నతో రఫీ భార్యకు పరిచయమైంది. అప్పటి నుంచి జంపన్న, రఫీ ఇంటికి వచ్చి వెళుతూ రఫీతో స్నేహం చేస్తూ వారింట్లోనే ఇద్దరు కలిసి మద్యం సేవించేవారు. ఈ క్రమంలోనే రఫీ భార్య జీనత్ పర్వీన్‌తో జంపన్నకు వివాహేతర సంబంధం ఏర్పడింది. రఫీ షిఫ్ట్ డ్యూటీకి వెళ్లినప్పుడల్లా జంపన్న వారి ఇంటికి వచ్చి వెళ్లేవాడు. ఈ విషయమై రఫీకి అనుమానం వచ్చి భార్యను, కొడుకును తీవ్రంగా మందలించాడు. ఆ విషయాన్ని పర్వీన్ జంపన్నకు చెప్పగా రఫీని ఎలాగైన అడ్డుతొలగించాలని సలహా ఇచ్చి ప్రోత్సహించాడు. మూడు నెలల క్రితం జంపన్న ఏవో మాత్రలు తెచ్చి రఫీ భార్యకు ఇవ్వగా భార్య కొడుకు కలిసి రఫీని హతమార్చాలని నిర్ణయించుకుని జ్యూస్‌లో వాటిని కలిపి ఇచ్చారు. ఆ ప్రయత్నం విఫలం కావడంతో 9వ తేదీ రాత్రి ఇంట్లో రఫీ నిద్రిస్తుండగా రఫీ కాళ్లను పర్వీన్ పట్టుకోగా కొడుకు రిషీద్ ఇంట్లో ఉన్న సుత్తితో తలపై గట్టిగా మోది హత్యకు పాల్పడ్డారు. పోలీసులు అనుమానంతో తల్లీకొడుకులను విచారించగా విషయం వెలుగులోకి వచ్చింది. సుత్తిని, రక్తం అంటిన బట్టలను మోతే ఇరవెండి గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో పడవేసినట్లు వారు పోలీసులకు తెలిపారు. రఫీ భార్య పర్వీన్, రిషీద్లను పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్కు తరలిస్తున్నట్లు సీఐ వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సై సంతోష్ పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వం పటిష్ట చర్యలు

**స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ అమలు**

**పోలీస్ నియామకాల్లో 33 శాతం**

**వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గండ్ర**

భూపాలపల్లి, జూన్13, ప్రభాతవార్త

మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. మంగళవారం సామల గార్డెన్స్‌లో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ భవేశ్‌మిశ్రా, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని,



ముఖ్యమైన శాఖలలో జిల్లా అధికారులుగా పనిచేస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మహిళ అధికారులు పలు శాఖలలో పని చేస్తూ జిల్లాలో అద్భుతమైన ఫలితాలను సాధించారని కొనియాడారు. ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం స్థానిక సంస్థల్లో మహిళలకు 50, పోలీస్ నియామకాల్లో 33 శాతం రిజర్వేషన్‌లను అమలు చేయటం జరిగిందని వెల్లడించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, భర్తల సహకారంతో అన్ని రంగాల్లో ముందున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్‌లకు వేతనాల పెంపు చేసిందని, మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్

**వరంగల్‌లోని వివిధ ప్రాంతాల్లో పర్యటన**

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ నగరంలో ఈ నెల 17న రాష్ట్ర ఐటి పురపాలక, ఐటి శాఖ మాత్యులు, కేటిఆర్ నగర పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమీషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీతో పాటు బల్దియా, కుడాకు సంబందించిన అధికారులు వరంగల్ నగరంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా



పోచమ్మమైదాన్ ప్రాంతం నిర్మించనున్న హరితహోటల్ ప్రాంతాన్ని లక్ష్మి మెగా టౌన్‌షిప్‌లో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూమ్ జర్నలిస్టు కాలనీ ఆజాంజాహీ మైదాన ప్రాంతం, కిలా వరంగల్ ప్రాంతంలో గల పురావస్తు శాఖ భవనం తదితర ప్రాంతాల్లో పర్యటించి సమర్ధవంతగా ఏర్పాట్లకు తగు సూచనలు చేశారు. మంత్రి పర్యటన విజయవంతం చేయడానికి వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్‌రషీద్, కూడా సిపివో అజిత్‌రెడ్డి, ఆర్డీవో మహేందర్‌జి, బల్దియా ఎస్ఇ కృష్ణారెడ్డి, సిఎంహెచ్‌వో డా.రాజేష్, సిహెచ్‌వో శ్రీనివాసరావు, కూడా సెక్రటరి డా. మురళీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.




# మహిళాసాధికారతకు కృషిచేసిన ఘనత కెసిఆర్‌దే

**-మహిళా సంక్షేమదినోత్సవంలో 'లింగాల'**

*మధిర,జూన్13(ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మహిళాసాధికారతే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలుచేసారని జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం రెడ్డిగార్డెన్స్ కళ్యాణమండపంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు గతంలో అంగన్‌వాడీ కార్యకర్తలుగా పిలిచే వారిని టీచర్‌గా పిలవడం ఆయాను వారికి టీచర్లకు రూ.10వేలు, ఆయాలకు రూ.7,500లు, గ్రామదీపికల జీతం



500లనుండి రూ.3,500లకు పెంచడం ద్వారా సముచిత గౌరవించడం జరిగిందన్నారు. ఐకెపిలను బలోపేతం చేసే దిశగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి కొనుగోలు ప్రక్రియను వారిద్వారా చేసామన్నారు. అన్నిరంగాల్లో మహిళలకు సమాన గౌరవాన్ని కల్పించి వారి ఆర్థికంగా స్వావలంభనను సాధించేందుకు కృషిచేసిన ఘనత సిఎం కెసిఆర్‌దేనన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామదీపికలు ఏర్పాటుచేసిన స్టాళ్ళలను పరిశీలించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

**-సరిచేయాలని విద్యుత్ అధికారులకు రైతుల వేడుకోలు**

*బోనకల్ (ప్రభాతవార్త):*

బోనకల్ మండలం గోవిందపురం ఎల్ గ్రామ రైతులు భయాందోళనకు గురవుతున్నారు. పంట భూముల్లో 3 ఫేస్ కరెంట్ తీగలు తెగి ప్రమాదకరంగా మారాయి. మంగళవారం రైతు ఆదూరి మనోజ్, 401, సర్వే నెంబర్ పొలంలో కరెంట్ తీగలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి. గాలి వర్షానికి వైర్లు తెగి రైతులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని, గత రెండు రోజుల క్రితం లక్ష్మీపురం గ్రామంలో మూగజీవులు మేతకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో తీగలు తెగి మూగజీవుల పై పడడంతో చనిపోయాయని వర్షానికి ముందు విద్యుత్ తీగల సరి చేయడానికి విద్యుత్ శాఖ లక్షల రూపాయలు ఖర్చు చేస్తుంది. కానీ పనులు నామమాత్రంగా చేస్తుండడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అనే చందంగా పరిస్థితి మారింది. ప్రమాదాలు జరగకుండా రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని, రైతులకు మోటార్ల ద్వారా బావులుకు, బోర్లుకు కరెంటు సరఫరా అందేలాగా చూడాలని రైతు పొలంలో ట్రాక్టర్లు దుక్కులు దున్న కోవాలంటే బయపడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో విద్యుత్ అధికారులకు చెప్పినా సమస్య పరిష్కరించలేదని



వాపోతునానరు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్య పరిష్కరించాలని అధికారులను రైతులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆదూరి మనోజ్, జెట్టం వీరబాబు, ఆదూరి రాధాకృష్ణ, మందా తీరమలి, దారెల్లి శ్రీను, దారెల్లి వెంకటేశ్వర్లు, మరికొందరు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల కోరల్లో సర్కారు బడులు- ప్రమాదభరితంగా భవనాలు

*కామేపల్లి, జూన్ 13 (ప్రభాతవార్త):*

సర్కారు బడులు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న వైనం జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న కామేపల్లి ఏజెన్సీ మండలంలో నెలకొంది. అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల్లో 55 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 38 ప్రాథమిక, 9 ప్రాథమికోన్నత, 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 1 నుండి 10 తరగతులకు చెందిన 3,150 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 228 మంది గురువులు వారికి విద్యాబోధన చేస్తున్నా రు. కంప్యూటర్ యుగంలో కూడా కంప్యూటర్ విద్య కేవలం ఉన్నత పాఠశాలల్లోనే అది అరకొరగా కొనసాగుతోంది. బంగారు తెలంగాణలో మిగిలిన పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందని ద్రాక్షగా మారింది. దీంతో విద్యార్థులు



నానా అవస్థలు పడుతున్నారు. జోగ్గూడెం, శ్రీరాంనగర్ తదితర పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరి ప్రమాదభరితంగా ఉండటంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని పాఠాలను నేర్చుకుంటు న్నారు. వర్షాకాలంలో ఆ భవనాలు కురియటమే గాక శ్లాబు పెచ్చులు ఊడి పడుతున్నాయి. పలు సందర్భాల్లో విద్యార్థులు శ్లాబు పెచ్చులు పడి గాయపడిన సందర్భాలు కూడా లేకపోలేదు. గోపాలపురం ప్రాథమిక పాఠశాలలో కిచెన్ షెడ్‌కు కనీసం తలుపులు కూడా లేవు. మండలంలో 19 పాఠశాలలకు ప్రహరీ గోడలు లేకపోవటంతో పాఠశాల ఆవరణాలలో పందులు, పశువులు యధేచ్ఛగా సంచరిస్తూ వాతావరణాన్ని కలుషితం చేస్తుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అనారోగ్యానికి



గురి అవుతున్న సంఘటనలు కూడా లేకపోలేదు. 30 పాఠశాలలకు టివిలు కూడా లేకపోవటంతో విద్యార్థులకు వినోదమూ, విజ్ఞానం అందటం లేదు. మిగిలిన 25 పాఠశాలల్లో కూడా టివిలు సక్రమంగా పనిచేయడం లేదు. ప్రభుత్వం విద్యుత్ బిల్లులను చెల్లించకపోవటం, వాటి ఆలనా, పాలనపై దృష్టి పెట్టకపోవటంతో అవి ఉండి ఉపయోగం లేకుండా అలంకార ప్రాయంగా దర్శ మిస్తున్నాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు .దివ్యాంగుల నిమిత్తం 25 పాఠశాలల్లో ప్రభుత్వం ర్యాంపులను కూడా ఏర్పాటు చేయలేదు. మూత్రశాలలు సైతం అధ్వాన్నంగా ఉన్నాయి. కిచెన్ షెడ్లు కూడా తలుపులకు నోచుకోలేదు. ఏళ్ల తరబడి సర్కారు బడుల్లో ఇదే తంతు కొనసాగుతుంది. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు కూడా లేవు. మండల పరిధిలోని పాఠశాలల్లో 11 అదనపు తరగతి గదులు అవసరం ఉన్నాయి. అదే విధంగా 41 పాఠశాలల్లో బాలబాలికల నిమిత్తం అదనంగా మరుగుదొడ్లను నిర్మించాల్సి న అవసరం ఉంది. మండల పాఠశాలలకు కేంద్ర బిందువుగా వనరుల కేంద్రంగా పనిచేసే ఎంఆర్‌సి కూడా గత 20 ఏళ్లుగా ప్రహరీకి నోచుకోవటం లేదు. మొత్తం మీద సమస్యల వలయంలో సరా కరు బడులు రాజ్యమేలుతున్నాయి. సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవటంతో అరకొర వసతులతో విద్యార్థులు, ఉపాధ్యా యులు అవస్థలు పడుతున్నారు. వసతుల లేకపోవటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నా ఇటు విద్యాశాఖా ఉన్నతాధికారులు, అటు ప్రభుత్వం ఎంతమాత్రం పట్టించుకోవటం లేదు. మొత్తం మీద ప్రభుత్వ పాఠశాలలు అనేక సమస్యలతో



నిండి ఉండడం వలన విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించి విద్యార్థులు, ఉపాధ్యా యుల అవస్థలను తొలగించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఉపాధ్యాయులు కూడా సమర్థవంతంగా విధులు నిర్వహించేలా కచ్చితమైన సమయపాలన పాటించేలా అందరికీ నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేయాలని, ప్రభుత్వ ఆశయం, విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చి సమాజంలో గౌరవప్రదంగా ఉన్న ఉపాధ్యా యవృత్తికి వన్నె తెచ్చి స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరుతున్నారు. లేని యెడల ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. సర్కారు బడులు వేసవి సెలవులు ముగించుకొని పునః ప్రారంభం కావడంతో ఇటు విద్యార్థులు, అటు ఉపాధ్యాయులకు విద్యాలయాలు సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయి..కొన్ని పాఠశాలల్లో స్వీపర్లు కూడా లేరు. మరికొన్ని పాఠశాలల్లో బడి గంట కూడా లేనటువంటి పరిస్థితి నెలకొంది. వాటి పరిష్కారంపై దృష్టి సారిస్తే ప్రవేటు పాఠశాలల్లో సాగుతున్న కార్పోరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

## అమిత్‌షా పర్యటనను విజయవంతం చేయండి



*ఎర్రుపాలెం (ప్రభాతవార్త):*

మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 15వ తేదీన ఖమ్మం నగరంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా విచ్చేయుచున్న నేపథ్యంలో సభను విజయవంతం చేయడం కోసం రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపుమేరకు మంగళవారం మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం నూతక్కి నరసింహారావు ఇంటి వద్ద సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యులుగా పఠాన్ చెర్వు, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, జిహెచ్ఎంసీ కార్పొరేటర్ పాల్గొన్నారు. నరేంద్రమోదీ పాలన విజయాలు, అభివృద్ధి, ప్రజా సంక్షేమంతోపాటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేకవిధానాలను భారీ బహిరంగ సభ ద్వారా ప్రజలకు తెలియజేసేందుకు కేంద్ర మంత్రి వస్తున్న సందర్భంగా ప్రతి కార్యకర్త ఛాలెంజ్‌గా తీసుకొని సభ సక్సస్ చెయ్యాలని, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, మండలం అధ్యక్షులు ముక్కపాటి శ్రీనివాసరావు, నియోజకవర్గం ఫుల్ టైమర్ రవి చంద్ర, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, జిల్లా కిసాన్ మోర్చా పుప్పాల చంద్రమౌళి, మిర్యాల నాగేశ్వరావు, మిర్యాల వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## దేవుళ్ళ కొలువుకు హాజరైన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



*బోనకల్ (ప్రభాతవార్త):*

మధిర డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ సైదా స్వగృహం నందు మంగళవారం దేవుళ్ళ కొలుపు కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్, మధిర ఇంచార్జ్ లింగాల కమల్‌రాజ్, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంధం శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మధిర టౌన్ అధ్యక్షులు పల్లబోతుల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, రజక సంఘం జిల్లా అధ్యక్షులు తమ్మారపు బ్రహ్మం, రైతు బంధు మండల కన్వీనర్ వేమూరి ప్రసాద్, రైతు సంఘం అధ్యక్షులు కాకాని శ్రీనివాసరావు, రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు మూడవత్ సైదా, యువజన విభాగం అధ్యక్షులు షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.




# తొలి అమరుడు శ్రీకాంత్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**- కలెక్టర్‌ను కలిసిన మాణిక్యారం గ్రామస్తులు**

*కొత్తగూడెం, జూన్ 13 - ప్రభాతవార్త:* తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మలి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ ఉమ్మడి ఖమ్మం జిల్లా తొలి అమరుడు రామటెంకి శ్రీకాంత్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మాణిక్యారం గ్రామస్తులు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. జిల్లాలోని ఇల్లెందు మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన తామంతా ఎస్సీ మాల కుటుంబాలకు చెందిన వారమని, మలి దశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఆత్మబలిదానం గావించుకున్న శ్రీకాంత్ అనే తొలి అమరుడిని ఇచ్చిన కుటుంబం తమదని అనాననరరు. తెలంగాణ వస్తే భవిష్యత్ తరాలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు ఆత్మ గౌరవంతో జీవించవచ్చని ఆత్మబలి దానం గావించుకున్న ఎందరో విద్యార్థి, యువకులలో రామటెంకి శ్రీకాంత్ ఒకరని, తన చావుతోనైనా రాష్ట్రం సిద్దించాలనే ఆకాంక్షతో 6.8.2011న ఉరి



వేసుకొని ఆత్మత్యాగం చేసుకున్నాడని, నాటి ఉద్యమ పోరాటకారులకు, అశేష ప్రజలకు తెలియనది కాదన్నారు. ఉమ్మడి జిల్లా నాటి పోరాటంలో శ్రీకాంత్ ఆత్మబలిదానం ఎంతటి భూమిక పోషించిందో తెలంగాణ వాధులకు తెలిసిందే నని, కేసీఆర్ ఉద్యమకాలంలో అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించగా ఎగిసిపడ్డ ఉద్యమం తెలంగాణ పోరాటంలో కీలకంగా మారిన సందర్భం ఆనాటి ఉద్యమానికి ఉందని, అలాంటి ఎన్నో పోరాట ఘట్టాలు, త్యాగాలు, వివక్షత, అవమానాలు అవహేళనలు చూసి చలించి పోయిన తమ కుటుంబ వారసుడు శ్రీకాంత్ హైదరాబాద్‌లో ఉన్నత చదువులు పూర్తి చేసుకొని పోరాటంలో భాగస్వామి అయ్యాడు. సింగరేరణి గని కార్మికుడు అయిన చిన్న సమ్మయ్య - రాధమ్మల నాలుగో సంతానంలో ఏకైక కుమారుడు శ్రీకాంత్ తన బంగారు భవిష్యత్తును తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అర్పించారని అన్నారు. అమరుడిగి మిగిలిపోయాడని, అలాంటి శ్రీకాంత్ కాంస్య విగ్రహాన్ని ఇల్లెందు పట్టణంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాణిక్యారం గ్రామస్తులు రామటెంకి అశోక్ కుమార్, చెన్నూరి సురేష్, అశోక్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుడిసెలు తొలగించటం అన్యాయం

*భూపాలపల్లి, జూన్13, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించటం అన్యాయం అని, గుడిసెలను తొలగించిన అధికారులను సస్పెండ్ చేయాలని సీపీఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఎం జిల్లా కమిటీ ఆద్వర్యంలో మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయం వెనుక భాగాన పది ఎకరాల స్థలంలో పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న క్రమంలో మున్సిపాలిటి, కలెక్టర్ కార్యాలయం, రెవిన్యూ, అటవీ, పోలీస్ వాళ్ల సహాయంతో జేసీబీలను పెట్టి అక్రమంగా తొలగించటం జరిగిందని ఆరోపించారు. ఇప్పటికి నాలుగు సార్లు తొలగించటం జరిగిందని, గుడిసెలలో ఉంటున్న వారిపై దౌర్జన్యంకు పాల్పడ్డారని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించారని అన్నారు. ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్న పేదలకు 125 గజాల స్థలం ఇచ్చి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు వెలిశెట్టి రాజయ్య, ఎండి రఫీ, శ్రీధర్, శేఖర్, చిన్న రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌టీపీలో పలువురి చేరిక

*భూపాలపల్లి, జూన్13, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీల నుండి అధిక సంఖ్యలో యువకులు అటికాపురం మహేష్ నేతృత్వంలో వైఎస్సార్ టీపీలో చేరటం జరిగిందని జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ వెల్లడించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద జోవర్ధన్, దొండపాటి మధుకర్‌రెడ్డి, నరేష్‌రమేష్, నవీన్, రాంచరణ్, హర్షిత్, సాయి, ప్రసాద్, శ్రీకాంత్, రాజ్‌కుమార్, రేవంత్, శ్రీహరి, రాకేష్, ప్రవీణ్, సాయిచంద్ పాల్గొన్నారు.

## డైరెక్టర్‌కు కాంట్రాక్ట్ కార్మికుల వినతి పత్రం

*కోల్‌బెల్ట్, జూన్13, ప్రభాతవార్త*



సింగరేణి డైరెక్టర్ ఫా బలరాంకు కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. సింగరేణిలో ఎన్నికల నిర్వహణ కోసం డిప్యూటి లేబర్ కమీషనర్ కార్యాలయం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశం వద్ద మంగళవారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు మూడు గంటల పాటు ధర్నా నిర్వహించారు. కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, 2022 సెప్టెంబర్ 26న చేసిన ఒప్పందం అమలు చేయాలని, సింగరేణి ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, బి మదు, కంపేటి రాజయ్య, ఓదెలు, కుమారి, అరవింద్, బానయ్య, సుధాకర్, సంపత్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆల్‌యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్‌గా డా.శ్రీధర్‌కుమార్‌లోధ్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు మంగళవారం జూమ్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఇందులో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్‌గా శ్రీధర్‌కుమార్ లోధ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గతంలో డాక్టర్ శ్రీధర్‌కుమార్ కేయూ కాంట్రాక్టు ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులుగా అదేవిధంగా అధ్యక్షుడుగా తెలంగాణ ఆల్ యూనివర్శిటీ కాంట్రాక్టు టీచర్స్‌కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అనుభవం ఉన్నది గత ఏడు సంవత్సరాల నుంచి కూడా కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తిగా ఈ చైర్మన్‌కి ఎన్నిక కావడం అభినందనీయమని కాంట్రాక్టు అధ్యాపకులు అందరు అభినందనలు తెలియచేశారు. కేయూ నుంచి అలాగే కో చైర్మన్‌గా జరుపుల చందులాల్, కో కన్వీనర్‌గా డాక్టర్ ఓ రవీందర్, డా.బి.అనిల్‌కుమార్, ఉమెన్ కన్వీనర్‌గా డా.జి.మధుశ్రీ, కో ఉమెన్ కన్వీనర్‌గా బి.మంజుల స్టీరింగ్ కమిటీ సభ్యులుగా ఆర్‌డి.ప్రసాద్, టెక్నికల్ ఇన్‌చార్జిగా డా.ఎం.సంగీత్‌కుమార్ ఎన్నికైనందుకు కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల నుంచి వీరికి అభినందనలు తెలియచేశారు.

## ఆర్ట్స్ కళాశాలలో తరగతులు ప్రారంభం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 ప్రభాతవార్త :*

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 2023-24 వార్షిక విద్యాసంవత్సరం సోమవారం నుంచి ప్రారంభమైందని విద్యార్థులు తరగతులకు హాజరు కావాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. అదేవిధంగా ఈనెల 20వ తేదీ నుంచి సెకండ్ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడుతాయని ఈ ప్రాక్టికల్ పరీక్షలు రోజుకు మూడు షెడ్యూల్‌లో నిర్వహించబడుతాయని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలలో 66మంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 13 ప్రభాతవార్త :*

కేయూ పరిధిలో జరుగుతున్న డిగ్రీ రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ పరీక్షలలో 66మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో ఏకశిల డిగ్రీ కళాశాల జనగామలో ఒకరు, ఏబీవీ డిగ్రీ కళాశాల జనగామలో ఒకరు, ప్రతిభ, డిగ్రీ కళాశాల చేర్యాలలో ఒకరు, వివేకానంద డిగ్రీ కళాశాల ఇచ్చోడలో 57మంది, ఛత్రపతి డిగ్రీ కళాశాల ఇచ్చోడలో ఆరుగురు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ తిరిగి అప్పగింత

*రాయపర్తి, జూన్ 13, ప్రభాతవార్త*




ఓ బాదితుడు పోగొట్టుకున్న ఫోన్‌ను పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తిరిగి అప్పగించిన సంఘటన రాయపర్తి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రాయపర్తికి చెందిన చిన్నాల రాజు అనే వ్యక్తి తన మొబైన్‌ను పోగొట్టుకున్నట్లు రాయపర్తి పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆ మొబైల్‌ను ట్రాక్ చేసి గుర్తించి బాదితునికి ఎస్ఐ బండారి రాజు, కానిస్టేబుల్ సంపత్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొబైల్ ఫోన్ పోయిన వెంటనే బాదితులు తమ దగ్గరలో ఉన్న పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఇప్పుడున్న అత్యాధునికి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సిగ్నల్స్ సహాయంతో వెంటనే సేకరించవచ్చన్నారు.

## మహిళాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

*పరకాల, జూన్ 13, ప్రభాతవార్త*

మహిళలకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మహిళలకు ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. దామెర మండలం దుర్గంపేట గ్రామంలోని ఆర్‌కే కన్వేన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మహిళా సంక్షేమ దినోత్సవం నియోజకవర్గ స్థాయి వేడుకల్లో హన్మకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్‌తో కలిసి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి కోసం పాటుపడుతుందని అన్నారు. దేశంలో ఎక్కడ ప్రవేశపెట్టని విప్లవాత్మక పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందని కొనియాడారు. మహిళలు ఆరోగ్య పరిరక్షణకు, భద్రతకు, అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రత్యేక ప్రోత్సాహన్ని అందిస్తున్న ప్రభుత్వమని అన్నారు. పరకాల, నడికుడ, పరకాల మున్సిపాలిటి, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం మండలాల పరిధిలోని మహిళా ప్రతినిధులు, అన్నిశాఖల మహిళా అధికారులు, ఐసిడిఎస్, సిడిపివో, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు, ఐకెపి ఏపిఎంలు, వివోఏలు, ఏపివోలు, మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మహిళా పంచాయతీ కార్యదర్శులున్నారు.

# రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం సీఎంకేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారు

**- తెలంగాణ మహిళా దినోత్సవంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



*చంద్రుగొండ, జూన్ 13 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని కమ్మ సత్రంలో మహిళా సంక్షేమ దినోత్సవంలో కలెక్టర్ అనుదీప్‌తో కలిసి ఆయన జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మహిళల కోసం ఎన్నో అద్భుతమైన పథకాలు తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే చెందుతుందని అన్నారు. ముఖ్యమంత్రి మహిళల కోసం షీటీం, కేసీఆర్ కిట్, అమ్మ ఒడి, ఆరోగ్యలక్ష్మీ లాంటి పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా సంక్షేమ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీలు బదావత్ శాంతి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, జెడ్పీ సీఈవో విద్యాలత, సంక్షేమ అధికారి సంజీవరావు, ఐసీడీఎస్ సీడీపీవో లెనీనా, కనకదుర్గ, కౌన్సిలర్లు సత్యభామ, మాదా సత్యవతి, మోరె రూప, అంబుల వేణు, ఎంపటీసీలు కొల్లు పద్మ, ఆర్తీ మక్కడ్, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌కాన్, దూడల బుచ్చయ్య, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, డైరెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్, యూసుఫ్, క్లాసిక్ దుర్గ, సత్యనారాయణ, తొగరు రాజశేఖర్, గడ్డం వెంకటేశ్వర్లు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అప్రెంటిషిప్ ట్రైనింగ్‌కు ధరఖాస్తుల ఆహ్వానం

**- జీఎం పర్సనల్ బసవయ్య**

*కొత్తగూడెం, జూన్ 13 - ప్రభాతవార్త:*



ఐటీఐ వివిధ ట్రేడ్‌లలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నుంచి సింగరేణి సంస్థలో ఒక సంవత్సర కాల పరిమితిలో అప్రెంటిషిప్ ట్రైనింగ్ కోసం ధరఖాస్తులు చేసుకోవాలని జీఎం పర్సనల్ కే.బసవయ్య తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, ఉద్యోగలు పిల్లలు పీఏఎఫ్ఎస్, పీడీఎఫ్ఎస్, ఇతరులు ధరఖాస్తులు చేరసుకోవాలని సూచించింది. జనరల్ కేటగిరి అభ్యర్థులు (31.5.1995 తరువాత జన్మించి ఉండాలి). కనీసం 18 సంవత్సరాలు నిండి ఉండాలని, 28 ఏళ్ల లోపు వయస్సు కలిగిన వారు, రిజర్వేషన్ అభ్యర్థులు (ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఈడబ్ల్యూఎస్ 31.5.1990 తర్వాత జన్మించి ఉండాలి) 33 ఏళ్ల లోపు వయస్సు కలిగి ఉండాలని సూచించారు. అభ్యర్థులు సింగరేని వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ ధరఖాస్తు పత్రాలను కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు, శ్రీరాంపూర్, ఆర్జీ1, ఆర్జీ2, అడ్రియాలా, భూపాలపల్లి ఎంవీటీసీల్లో ఈ నెల 30వతేదీ సాయంత్రంలోపు అందజేయాలని చెప్పారు.

# మేకల గుంపులో చేరిన కొండగొర్రెపిల్ల

*జూలూరుపాడు, జూన్ 13 - ప్రభాతవార్త:*

మండలంలోని బేతాళపాడు పంచాయతీ రాచబండ్ల గ్రామానికి చెందిన ఎర్రబోయిన నరసింహారావునకు చెందిన మేకలు గత పది రోజుల క్రితం అడవిలోకి మేతకు వెళ్లగా వాటితో కలిసి కొండగొర్రె (మగపిల్ల) సుమారు 2 నెలల వయస్సు కలది వచ్చింది. అతను గమనించి దానికి ఎలాంటి ప్రాణహాని చేయకుండా పాలు, మేత పెట్టి కాపాడాడు. మంగళవారం ప్రత్యేక సమాచారం మేరకు రేంజ్ సిబ్బందితో కలిసి అతని దగ్గర నుంచి కొండగొర్రెను స్వాధీన పర్చుకొని దానిని సమీప అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదలడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వోతో పాటు ఎఫ్ఎస్‌వో మల్లయ్య, ఎఫ్‌బీవో చింత వెంకటేశ్వర్లు, నరసిహారావు, కిషన్ ఉన్నారు.



# రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*పాల్వంచ, జూన్ 13 - ప్రభాతవార్త:*



రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో పాల్వంచ పట్టణ అద్యక్షుడు కోళ్లపూడి ప్రవీన్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు మహిళలు బీఎస్పీలో చేరారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నుంచి 21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు అంటూ ప్రభుత్వం చేస్తున్న హడావుడి పడుతున్న ఆరాటం చూస్తుంటే నవ్వొస్తుందని అన్నారు. 2014 సంవత్సరం నుంచి 2018 వరకు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు కల్పించలేని దౌర్భాగ్య ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ మాత్రమేనని, రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో లేవని మహిళలపై లైంగిక వేదింపులు, అత్యాచారాలు, హత్యలు జరగడం పరిపాటిగా మారిపోయిందని, ఇంత జరుగుతున్న వీటిని ఉక్కుపాదంతో అణచాల్సిన వ్యక్తులే నిమ్మకుండిపోవడం దౌర్భాగ్యం అని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీ మహిళ సమతను అత్యాచారం చేసి హత్య చేస్తే ఆ ఘటనపై నిష్పక్షపాత విచారణ చేసి నేరస్తులను శిక్షించాల్సింది పోయి వారిని కాపాడిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దొరల పాలనలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మహిళలపై యధేచ్చగా దాడులు జరుగుతు న్నాయని, బాధితులకు ఎక్కడ న్యాయంజరిగిన దాఖలాలు కనిపించడం లేదని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు ద్వారా కేసీఆర్‌కు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోలా మల్లికా, సరోజ, మార్తమ్మ, లక్ష్మీ, రమణ, రాజేశ్వరిలు పాల్గొన్నారు.




# పెద్దమ్మతల్లి ఆలయానికి ఆర్థికసాయం

*పాల్వంచ, జూన్ 13 - ప్రభాతవార్త:*



మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ఉన్న పెద్దమ్మతల్లి ఆలయం వద్ద భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి షెడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పాల్వంచ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చలువాది ప్రకాష్ ప్రోద్బలంతో షెడ్డు నిర్మాణానికి కావాల్సిన లక్ష రూపాయలను కొండ్లె వెంకన్న తన భార్య విజయలక్ష్మీ జ్ఞాపకార్థం అందించారు. ఆలయ ఈవో రజనీకుమారి, దేవస్థానం చైర్మన్ల మహిపతి రామలింగంకు ఈ నగదును అందించారు. ఈ కార్యక్రమంలో సందీప్‌లు పాల్గొన్నారు.

# మండంలో అడిషనల్ డైరెక్టర్ పర్యటన

*జూలూరుపాడు, జూన్ 13 - ప్రభాతవార్త:*



మండలంలోని పెండ్యాల భాగ్యలక్ష్మీ మెమోరియల్ ప్రాథమిక పాఠశాల జూలూరుపాడునకు అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ టెక్స్ బుక్ అండ్ లైబ్రరీ తెలంగాణ రాష్ట్ర అధికారి సున్నం శ్రీనివాసచారీ ఆకస్మిక తనిఖీ చేశారు. ఎఫ్ఎల్ఎన్ మానిటరింగ్ చేయడం జరిగింది. పాఠశాలలో ఉపాధ్యాయులు తయారు చేసిన భోధనోపకరణాలను పరిశీలించారు. విద్యార్థులకు యూనీఫాం అండ్ పాఠ్యపుసనతకాలను అందించారు. పాఠశాలలో 4వ తరగతి చదివే విద్యార్థులకు గురుకులం సీట్లు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. మద్యాహ్నం భోజనంలోనే కొత్త విషయాలు తెలియజేశారు. తొలిమెట్టులో భాగంగా కార్యకమ్రాలను పరిశీలించారు. ఎంఈవో వెంకట్, హెచ్ఎం వాకపల్లి గీత, ఉపాధ్యాయులు భాస్కర్, సీతారాములు, స్వర్ణ, విజయలక్ష్మీ, పద్మ పాల్గొన్నారు.

# ఆగస్టులో సింగరేణి గుర్తింపు ఎన్నికలు

**- డిప్యూటీసీఎల్‌సీ శ్రీనివాస్**

*కొత్తగూడెం, జూన్ 13 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికలను ఆగస్టు నెలలో నిర్వహించేందుకు డిప్యూటీ సీఎల్‌సీ సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. యూనియన్ ఎన్నికలపై మరలా ఈ నెల 24వ తేదీన జరిగే సమావేశంలో ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేస్తామని ఆయన స్పష్టం చేశారు. యూనియన్ ఎన్నికలను ఆగస్టు నెలలో జరుపుతామని అంగీకరించారు. హైదరాబాద్‌లో డీవైసీఎల్సీ సమక్షంలో డైరెక్టర్ (పా)తో గతంలో యూనియన్లతో జరిగిన అగ్రిమెంట్ కాంట్రాక్టు కారిమ్రకుల సమస్య గురించి చరినచంచారు. డైరెక్టర్ (పా) గత అగ్రిమెంట్ ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అమలు చేయడం, నర్సరీ కార్మికులకు కనీస వేతనం చెల్లించడం, కాంట్రాక్టు కార్మికుల కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ మెడికల్ ట్రీట్‌మెంట్ ఇప్పించటాన్ని అమలు చేస్తామన్నారు.

# రూ.8 లక్షలు డ్వాక్రా డబ్బులు గోల్‌మాల్

- గ్రామ దీపిక నుంచి ఏపీఎం వరకు అందరూ దొంగలే
- బహిరంగ ఆరోపణలు చేస్తున్న మహిళలు
- మండలంలో అరకోటికి పైగానే గోల్‌మాల్ జరిగినట్లు ఆరోపణలు
- వెలుగు ఆఫీస్‌లో జరుగుతున్న చీకటి రాసలీలలే కారణమంటు గుసగుసలు

*చంద్రుగొండ, జూన్ 13 - ప్రభాతవార్త:*

రూ. 8 లక్షలు పైగా డ్వాక్రా మహిళల డబ్బులు గోల్‌మాల్‌కు పాల్పడిన ఘటన మండలంలో పోకలగూడెం గ్రామంలో మంగళవారం వెగులులోకి వచ్చింది. చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామంలో ఉన్న గ్రామదీపిక గ్రామంలో డ్వాక్రా మహిళలు శ్రీనిధి ద్వారా లోన్లు తీసుకున్న గ్రూపుల నుంచి నెలనెల గ్రూపు సభ్యుల నుంచి డబ్బులు వసూలు చేసి అదే గ్రామంలో ఉన్న గ్రామ దీపిక అనే ఆమె లక్షలు రూపాయలు గోల్‌మాల్ చేసి డబ్బులు బ్యాంకులో జమ చేయకపోవడంతో హైదరాబాద్ నుంచి శ్రీనిధి అధికారులు నేరుగా లోన్ తీసుకున్న గ్రూపు సభ్యులకు ఫోన్ చేసి గత కొన్ని నెలల నుంచి లోన్ చెల్లించడం లేదంటూ తెలపడంతో అవాక్కైన డ్వాక్రా గ్రూప్ సభ్యులు గ్రామంలో ఉన్న గ్రామ దీపికను నిలదీయడంతో నేను కట్టినాను అంటూ





బుకాయించడం, శ్రీనిధి అధికారులు గ్రామాల్లో గ్రుపులను పరిశీలించడానికివచ్చిన అధికారులను సీసీని గ్రామ దీపికను గ్రామంలో ఉన్న వందల మంది డ్వాక్రా మహిళలు ఆంజనేయ ఆలయంలో వారిని బదించి గట్టిగా నిలదీయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. లోన్ తీసుకున్న గ్రూప్ సభ్యులందరూ ప్రతినెలా లోన్ డబ్బులు గ్రామ దీపిక వసూలు చేసి తమ వద్ద ఉన్న బుక్కులలో రాసుకుంటూ చూపుతున్నారు. అంటే బ్యాంకులో జమ చేస్తున్నారు అనుకున్నాను తీరా శ్రీనిధి అధికారులు ఫోన్ చేసి తెలిపేంత వరకు తెలియదని తెలిపారు. గ్రామంలో నెలకి లక్షకుపైగా వసూలు చేసిన డబ్బులు వీవో ద్వారా బ్యాంకుల్లో జమ చేయాలి. అవి సీసీ అధికారి చూసి శ్రీనిధికి జమ చేయాల్సి ఉంటుంది. మండల అధికారైన ఏపీఎం పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఏ ఒక్క నెల డబ్బులు జమ కాకపోయినా ఖచ్చితంగా అధికారుల దృష్టికి చేరుతుంది. అంటే గత ఆరు నెలల నుంచి వసూలు చేసిన డబ్బులు జమ కావడం లేదంటే ఖచ్చితంగా గ్రామ దీపిక నుంచి ఏపీఎం వరకు అందరికీ తెలిసి జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఆ నలుగురు దీనికి బాధ్యులే అంటే ఉన్నత అధికారులు అంటున్నట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా మండలంలో ప్రజలు మరోలా ఆరోపిస్తున్నారు. ఒక్క పోకలగూడెంలోనే 8 లక్షల పైగా గోల్‌మాల్ జరిగితే ఇక మండలంలో అరకకోటికి పైగానే డ్వాక్రా డబ్బులు స్వాహా జరిగినట్లు గుసగుసలు వినబడుతున్నాయి. ఇంత జరుగుతున్న ఏపీఎం ఏమీ మాట్లాడం లేదు. అంటే అంతర్యం ఏమిటో అంటూ అతనికి అంతా తెలిసే జరుగుతుందా అనే కోణంలో ఆరా తీయగా అసలు వెలుగు ఆఫీస్‌లో జరుగుతున్న అధికారుల చీకటి రాసలీలలు వెలుగులోకి రానున్నాయి. అందువల్లనే మండలంలో డ్వాక్రా మహిళల డబ్బులు గోల్‌మాల్ జరుగుతున్న వెలుగు అధికారులు వెలుగులోకిని రానివ్వడం లేదంటూ తెలుస్తుంది. ఎందుకంటే వారి చీకటి రాసలీలలు వెలుగులోకి వస్తాయని వెలుగు ఆఫీస్‌లో విధులు నిర్వహిసునతన్న ముగ్గురు సార్లు కూడా ముగ్గురు రాసీలాల్లో మునిగి తేలాడుతూ ఏళ్ల గడుస్తున్నా మండలాన్ని వీడటం లేదు. అందుకేనేమో ఎనకట పెద్దలు అన్నట్లు ఆడవారి వల్ల రాజ్యాలు కూలిపోతాయి అంటారు. అది నిజమే అని నిరూపించుకున్నారు మన వెలుగులో పనిచేస్తున్న ముగ్గురు అధికారులు. వీరి వల్ల పోకలగూడెం గ్రామంలో 8 లక్షలకుపైగా గోల్‌మాల్ అదే విధంగా మండలంలో అరకోటికి పైగా డ్వాక్రా మహిళల డబ్బులు గోల్‌మాల్ జరిగినట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. ఇప్పటికైనా మండలంలో డ్వాక్రా మహిళ గ్రూపుల నుంచి ఎంత గోల్‌మాల్ జరిగిందో సర్వే చేయకపోతే మరికొద్ది రోజుల్లో ఈ ముగునగరు అధికారులు బదిలీలపై వేరే మండలానికి వెళ్తున్నట్లు తెలుస్తుంది. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొని కంటే ముందుగానే వారిని బదిలీ కాకముందే మండలంలో డ్వాక్రా మహిళలు తమ నెలవారి వసూలు చేసిన డబ్బులను మీ గ్రామ దీపికలు బ్యాంకుల్లో జమ చేస్తున్నారో లేదో తెలుసుకోవాల్సిందిగా తెలియజేయడమైంది.

**- అందరూ దొంగలు : డ్వాక్రా మహిళ**



గ్రామంలో జరిగిన డోక్రా డబ్బులు గోల్‌మాల్ విషయం గ్రామదీపిక సీసీ, ఏఈఎం అందరికీ తెలిసే జరిగింది అంటూ తెలిపారు. అందుకే ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు. ఇక్కడే ఇన్ని లక్షలు జరిగితే మండలంలో ఇంకెన్ని లక్షలు గోల్‌మాల్ జరిగిందో అంటూ తెలిపారు.

**- మా డబ్బులన్నీ మింగేశారు : మహిళ ఆవేదన**

ఎంతో కష్టపడి పనిచేసి శ్రీనిధి నుంచి తీసుకున్న లోన్ డబ్బులు ప్రతీనెలా కట్టిన డబ్బులను బ్యాంకులో జమ చేయకుండా అందరూ కలిసి మింగేశారు అంటూ తెలిపారు. ప్రతీ నెలా 11వ తేదీ లోపే డబ్బులు చెల్లించాము. తిన్నా తినక పోయిన ప్రతీనెలా డబ్బులు చెల్లించాము. మీరు డబ్బులు బ్యాంకులో జమ చేయకపోవడం వల్ల మాకు అధిక వడ్డీలు చెల్లించాల్సి వస్తుంది.

---

## మున్నూరు కాపు సంక్షేమానికి ప్రభుత్వ కృషి

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13:*



మున్నూరు కాపు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలంలోని మున్నూరు కాపు సంక్షేమ సంఘం కార్యాలయం నందు జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపులకు అండగా ఉంటుందని, అన్ని రకాలుగా అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు సంఘం నాయకులు వలసాల వెంకట్రామారావు, కుర్రి నాగేశ్వరరావు, గాండ్ల సురేష్, వన్నం కృష్ణమోహన్, ఎడవల్లి వెంకటయ్య, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

---

## దడ పుట్టిస్తున్న ధరలు

**నింగినంటుతున్న నిత్యావసరాలు**

**కొనలేక సామాన్యుడు విలవిల**

*కరకగూడెం,భాతవార్త:*



పెరుగుతున్న ధరలు మద్య తరగతి ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. నిత్యావసరాల ధరలు పెరగడంతో సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. వేసవి ఎండలతో పోటీ పడుతూ కూరగాయలు మాంసం నిత్యావసర సరుకుల ధరలు మండిపోతున్నాయి. మార్కెట్‌లో బెండకాయ, టమాటా, క్యారట్, బీరకాయ, పచ్చిమిర్చి, చిక్కుడు, వంకాయ, దొండకాయ కిలో 70 రూపాయల పైనే ధరలు పలుకుతున్నాయి. బీరకాయ మిరపకాయలు కిలోకు రూ 120. అల్లం, వెల్లుల్లి కిలో 2 వందల రూపాయలకు చేరుకున్నాయి.

**సాగుకు మించిన డిమాండ్ :** జిల్లాలోని పలు గ్రామాల్లో రైతులు కూరగాయలు, ఆకుకూరలు సాగు చేస్తున్నారు. ఇవి జిల్లా అవసరాలకు సరిపోవడం లేదని వ్యాపారులు అంటున్నారు. జిల్లా కేంద్రంతోపాటు మండలాల్లోని వారాంతపు సంతలకు వ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలు తెచ్చి అమ్ముతున్నారు. వేసవి కాలం కావడం వలన సాగు తగ్గింది, వివాహాల సీజన్ కావడంతో డిమాండ్ దీంతో వ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి తీసుకొస్తుండడంతో రవాణ ఖర్చులతో కలిపి ధరలు పెరుగుతున్నాయి.

**మాంసం ధరలు పైపైకి :** చికెన్ ధరలు రికార్డు స్థాయికి చేరింది. ఈ ఏడాది అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవడంతో కోళ్ల ఉత్పత్తి తగ్గింది. దీంతో వారం రోజులుగా చికెన్ ధరలు పెరుగిపోతున్నాయి. సోమవారం లైవ్ బర్డ్ ధర 190. స్కిన్‌తో 290. స్కిన్‌లెస్ 320 రూపాయలకు చేరుకుంది. మటన్ ధర 700 నుంచి 800 రూపాయల వరకు చేరుకుంది. 15రోజులుగా శుభకార్యాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. మార్కెట్ అవసరాల మేరకు కోళ్ల ఉత్పత్తి లేక పోవడంతో చికెన్ ధరలు పెరుగుతున్నాయి.

**ధర పెరగడంతో గిరాకీ తగ్గింది,**
**సయ్యద్ అజీమ్ చికెన్ షాప్‌యజమాని**



ఎండ తీవ్రతతో కోళ్ల ఉత్పత్తి తగ్గింది. దీంతో కిలో 250 రూపాయలు ఉన్నధర 320కి పెరిగింది. గిరాకీ పూర్తిగా తగ్గింది. వర్షాలు కురిస్తే తప్పా పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం లేదు.

**ఎండలతో కూరగాయల దిగుబడి తగ్గింది :** ఎండలు పెరగడంతో కూరగాయల దిగుబడి తగ్గింది. పండిన వాటికి ఎక్కుధర ఉండడంతో కొనేవాళ్లు తగ్గిపోయారు. మరో రెండు రోజులు ఎండలు ఇలాగే కొడితే కూరగాయల మొక్కలు కూడా ఎండిపోతాయి రైతు ఖాజమియ పద్మాపురం.

### మహిళా సంక్షేమానికి దేశంలోనే

# విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టిన సీఎం కేసిఆర్

**-మేయర్ నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి**



ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన మహిళా సంక్షేమ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మార్కెట్ చైర్పర్సన్ శ్వేత, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్త రామదాసు



కళాక్షేత్రంలో వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మహిళా సంక్షేమానికి దేశంలోనే విప్లవాత్మక పథకాలను ప్రవేశపడుతున్నారని అన్నారు. కేసిఆర్ కిట్ ద్వారా 9 ఏళ్లలో 13,90,636 మందికి కిట్లతో పాటు, ఆర్థిక సహాయం అందజేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. దేశంలోని మరే రాష్ట్రంలో లేని విధంగా అంగన్వాడీ టీచర్లకు ప్రతినెల రూ.13,650, ఆశా కార్యకర్తలకు రూ.9,750 పారితోషికం ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. మహిళలు పరిశ్రామికవేత్తలుగా ఎదగాలనే సంకల్పంతో అంకుర సంస్థలకు ప్రోత్సాహన్ని కల్పించడం కోసం వీ-హబ్ ఏర్పాటు చేశారని తెలియజేశారు. గర్భిణీల్లో రక్తహీనత పౌష్టికాహార లోపాలను నియంత్రించేందుకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లును అందజేస్తున్నారన్నారు. మహిళలకు సివిల్ పోలీస్ ఉద్యోగ నియామకాలోల 33%, ఆర్మీ రిజర్వ్ పోలీస్ నియామకాల్లో 10% రిజర్వేషన్లను కల్పిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని ఖమ్మంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాన్ని అందించే విధంగా కృషి చేస్తున్నారన్నారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఎప్పటికప్పుడు సంక్షేమ పథకాల్లో సమస్యలు లేకుండా సమీక్ష నిర్వహించి అధికారులను అప్రమత్తం చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, సీనియర్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, పాకలపాటి విజయనిర్మల, అమృతమ్మ, పైడిపల్లి రోహిణీ, కణం వైష్ణవి, పగడాల శ్రీవిద్య, వల్లా రోజలీనా, రావూరి కరుణ, చిరుమామిళ్ల లక్ష్మి, ఆళ్ల నిరీష, ధనాల రాధా, తోట ఉమారాణి, తోట గోవిందమ్మ, దండా జ్యోతిరెడ్డి, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే దేశ భవిష్యత్తు

**భట్టి యాత్ర సరికొత్త విప్లవాన్ని తెస్తుంది**

**వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**మీడియా సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ ఇన్చార్జి ఓబేదుల్లా కొత్వాల్**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఈ దేశ భవిష్యత్తు కాంగ్రెస్ తోనే బాగుపడుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖమ్మం పార్లమెంట్ ఇన్చార్జిగా నియమింపబడిన ఎండి.ఓబేదుల్లా కొత్వాల్ అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి పార్లమెంటు పరిధిలోని కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు పడిపోతున్నాయని, ఈ దేశ భవిష్యత్తు




గాని రాష్ట్ర భవిష్యత్తుగాని బాగుపడాలంటే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఆదిలాబాద్ నుంచి పీపుల్స్ మార్చ్ పేరుతో పాదయాత్ర ప్రారంభించి ఇప్పటికి దాదాపు 1200 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసిన సీఎల్పీ నేత బట్టి విక్రమార్క వెనకబడిన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల గుండెచప్పుడు తెలుసుకుంటూ అడుగులు వేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తమకు అండగా ఉంటుందని ప్రజలందరికి భట్టి విక్రమార్క తన పాదయాత్ర ద్వారా నమ్మకం కలిగించారని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అభ్యుదయవాదులు, లౌకికవాదులు అంతా అటు బీజేపీ, ఇటు బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, రాష్ట్ర నాయకులు పొట్ల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, రామిరెడ్డి గోపాలరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ రెడ్డి, మిక్కిలినేని నరేంద్ర, పి.వీరభద్రం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు యడ్లపల్లి సంతోష్, కాంగ్రెస్ నాయకులు ముస్తఫా, రైతు సంఘం నాయకులు ఎం.శేఖర్‌గౌడ్, నాగళ్ళ దీపక్ చౌదరి, భద్రాద్రికొత్తగూడెం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టాలి

**-ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్**



ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త : రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని 2,5వ డివిజన్లలో కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టాలని బూత్ కమిటీ సభ్యులతో ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశానుసారం కార్పొరేటర్లు అందరూ మీ మీ డివిజన్లలో ఇంటింటికి వెళ్లి కొత్త ఓట్లు నమోదు, ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టాలని కోరారు. సీనియర్ నాయకులు నర్రా ఎల్లయ్య, మాధవ రావు, కోటి కొమరయ్య, కొల్లేటి రాధాకృష్ణ, కొండం తార, 2, 5వ డివిజన్ల నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.




## ప్రియదర్శినిలో క్యాంపస్ నియామకాలు

ఖమ్మం విద్యావిభాగం, జూన్ 13, ప్రభాతవార్త:



ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాలలో మైండ్ స్పార్క్ హైదరాబాదు వారిచే క్యాంపస్ నియామకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అవినాష్ సీనియర్ మేనేజర్, వినయ్ వైస్ ప్రెసిడెంట్, జాక్సన్, జోసెఫ్ సీహెచ్ఆర్ విద్యార్థినులకు ఉద్యోగ విధుల గురించి వివరించారు. విద్యార్థుల బృంధ చర్చ,ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. వివిధ భాగాల నుంచి 120 మంది విద్యార్థినులు హాజరు కాగా, వారిలో 22 మంది ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఎంపికైన విద్యార్థినులను అకాడమిక్ కౌన్సిలర్‌లుగా ఎంపికయ్యారని, వీరికి వార్షిక వేతనం రూ. 6 లక్షలు వస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ డా. బి. గోపాల్‌లు, అధ్యాపకులు అభినందించారు.

## ఉచిత డెత్ సర్టిఫికెట్ల నివేధిక పత్రాల పంపిణీ

ఖమ్మం, జూన్ 13, ప్రభాతవార్త:

మరణించిన వ్యక్తుల అంత్య క్రియలు పూర్తయిన తరువాత వారి పేరుతో డెత్ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకునే మరణ నివేధిక పత్రాలను కాటికాపరి జాంబవంతుడు సొసైటీ సేవ కమిటీ ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఖమ్మం నగరంలో మున్నేరు వైకుంఠ దామంల నివేధిక ధృవపత్రాల దరఖాస్తులను అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా కాటికాపరి జాంబవంతుడు సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాలు మాట్లాడుతూ మరణించిన వ్యక్తి అంత్యక్రియల తరువాత వారి పేరున మూడు రోజులలో ఎలాంటి లాయర్ నోటరి, గెజిటెడ్ సంతకాలు లేకుండా డెత్ సర్టిఫికెట్ పొందేందుకు మున్సిపాలిటీ ఉద్యోగి జవాన్‌కు దరఖాస్తు చేసుకునే మరణ నివేధిక కొరత ఏర్పడిందన్నారు. మరణించిన వారి కుటుంబ సభ్యుల కోసం మరణ నివేధిక పత్రాల సమస్యను తీర్చేందుకు జాంబవంతుడు సొసైటీ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. వైకుంఠ దామరంలో మరణించిన వారి అంత్యక్రియలు నిర్వహించిన కుటుంబ సభ్యులు సౌకర్యార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మరణ నివేధిక పత్రాలు అందుబాటులో లేక పోవడంతో , సమానికి డెత్ సర్టిఫికెట్ కు అ ప్లై చేసుకోలేక మున్సిపల్ కార్పొరేషన్ ఇచ్చిన మూడు రోజుల గడువులో సర్టిఫికెట్ పొందడం సమస్యగా మారిందని, ఆ సమస్యను తీర్చేందుకు మరణ నివేధిక పత్రాలను అందిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం మాజీ కార్పొరేట్ పాలమడుగు పాపారావు వారి కుటుంబ సభ్యురాలు మరణించడంతో ఆమె అంత్య క్రియలు నిర్వహించిన తరువాత ఆయనకు మరణ నివేధిక పత్రాన్ని కాటి కాపరులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె. సైదులు, పడిశాల వీరస్వామి, గట్టి కొండ చుక్కయ్య, కె. కాశయ్య, ఏపూరి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.






## సింగరేణి ఎన్నికలు జరగకుండా ఆటంకాలు

**-మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ**

**బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13:*



సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరగకుండా ఎన్నో ఆటంకాలను సృష్టిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం, దాని అనుబంధ సంఘం టీబీజీకేఎస్ ఎన్నో ఆటంకాలు సృష్టిస్తూ కాలం గడుపుతున్నాయని ఐఎన్‌టీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి వైస్ ప్రసిడెంట్ వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌లో సింగరేణి గుర్తింపు ఎన్నికల గురించి జాతీయ సంఘాలు మాట్లాడటం జరిగిందన్నారు. ఈ నెల 26న మరో మారు యాజమాన్యం, జాతీయ సంఘాలతో చర్చలు జరిగిన తర్వాత ఎన్నికల తేదీలు ప్రకటిస్తామని సెంట్రల్ ఆర్ఎల్‌సీ చెప్పిందన్నారు. సింగరేణి గుర్తింపు ఎన్నికలు ఆగస్టు నెలలో జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో టి.పెద్దనాగయ్య, వి.రాజలింగు, వి.సత్యనారాయణ, బి.ముక్తేశ్వరరావులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలను ఇబ్బంది పడుతున్నారు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13:*



రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సామాన్య ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు చందా సంతోష్‌కుమార్, కాటిబోయిన నాగేశ్వరరావులు అన్నారు. మంగళవారం మణుగూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సకాలంలో కుల, నివాస, ఆధాయ ధృవీకరణ పత్రాలు సకాలంలో అందడం లేదన్నారు. సమయానికి సర్టిఫికేట్లు అందక విద్యార్థులు, నిరుద్యోగ యువత ఉద్యోగాలు, సామాన్య ప్రజలు ప్రభుత్వ పథకాలను కోల్పోతున్నారని తెలిపారు. సకాలంలో సర్టిఫికేట్లు ఇవ్వకుండా రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం సుధాకర్‌రెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణ, వజ్జా మహేష్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతకు మారుపేరు దయాకర్‌రెడ్డి : వంశీ

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*

తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి మృతి బాధాకరమని ఇల్లెందు నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ వంశీ అన్నారు. పార్టీ శ్రేణులకు నిత్య పోరాట స్ఫూర్తినిచ్చే నిబద్దత కలిగిన ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసే నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా దయాకర్‌రెడ్డి అకాల మరణం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకే కాకుండా, తెలుగుదేశం పార్టీకి, తెలుగు ప్రజలందరికీ పూడ్చుకోలేని నష్టమని అన్నారు. ఈ సందర్భంగా పుట్టెడు దుఖంలో ఉన్న సీతా దయాకర్‌రెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ తరుపున ప్రగాడ సానుభూతి తెలుపుతున్నట్లు ప్రకటించారు.

# నలుగురు మావోయిస్టు మిలీషియా సభ్యులు అరెస్టు

*అశ్వాపురం,జూన్13,ప్రభాతవార్త.*




భద్రాద్రికొత్తగూడెం జిల్లా చర్ల ప్రాంతంలోని నిషేధిత సీపీఐ మావోయిస్టులకు జిలెటిన్ స్టిక్స్,కార్టెక్స్ వైర్ సరాఫరా చేస్తూ కుమ్మరిగూడెం వద్ద నిర్మాణంలోవున్న సీతమ్మసాగర్ బ్యారేజ్ వద్ద నలుగురు మిలీషియా పట్టుబడినట్లు మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు తెలిపారు.మంగళవారం సాయంత్రం అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితులను హాజరుపరిచారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ చర్ల మండలం కుర్నవల్లికి చెందిన ఇర్ప రామారావుతో పాటు,అశ్వాపురం మండలంలోని కట్టంవారిగూడెంకు చెందిన కొమరం అర్జున్, అమెర్దా గ్రామానికిచెందిన గుజ్జుల సత్యనారాయణరెడ్డి, అమ్మగారిపల్లి పంచాయతీకి చెందిన కన్నెబోయిన వెంకటేశ్వర్లును మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తామని తెలిపారు.వీరిలో ఇర్ప రామారావు మాజీ ఎంపీటీసీ,నిషేధిత సీపీఐ మావోయిస్టులకు ఆశ్రయం కల్పించేవాడని ,ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రసంగించేవాడని తెలిపారు.రామారావుకు సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణపనులు చేపడుతున్న మెగా కంపెనీలోని సబ్‌కాంట్రాక్టర్ వద్ద బ్లాస్టింగ్,డ్రిల్లింగ్ సూపర్‌వైజర్‌గా పనిచేసే కన్నెబోయిన వెంకటేశ్వర్లు జతకలవడంతో మరో ఇద్దరిని కలుపుకొని మావోయిస్టులకు జిలెటిన్ స్టిక్స్, కార్టెక్స్ వైరు సరఫరా చేసేందుకు పూనుకున్నారు. వీరివద్ద నుండి ఎనిమిది జిలెటిన్ స్టిక్స్,50మీటర్ల కార్టెక్స్ వైరు స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు.రామారావుపై గతంలో చర్ల పోలీస్‌స్టేషన్‌లో నాలుగు కేసులు నమోదయ్యాయని, ఈ సంవత్సరం ఫిబ్రవరి మొదటివారంలో ఎర్రబోరు-బోదపల్లి గ్రామాలమధ్య తారురోడ్డుపై 20కేజీల మందుపాతరను అమర్చి పోలీసులను చంపడానికి వేసిన పథకంలో నిందితుడని తెలిపారు.మీడియా సమావేశంలో సీఐ చెన్నూరి శ్రీనివాస్,ఎస్సై సురేష్ పాల్గొన్నారు.

# ప్రజలు కేసీఆర్ మాటలు నమ్మే పరిస్థితిలో లేరు

**-ఈ నెల 15న అమిత్‌షా సభ**

**జయప్రదం చేయాలి**

**-బీజేపీ రాష్ట నాయకులు**

**గరికపాటి రాంమోహ్మన్‌రావు,**

**ఏనుగుల రాకేష్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13:*



తెలంగాణలో గడీల ప్రభుత్వం నడుస్తుందని రాబోయే కాలంలో కేసీఆర్ కుటుంబాన్ని గడీల నుండి తరిమివేసే రోజులు వచ్చాయని, కేసీఆర్ చెప్పే కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బీజేపీ రాష్ట్ర నాయకులు గరికపాటి రాంమోహన్‌రావు, ఏనుగుల రాకేష్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం వారు మణుగూరు స్నేహ గార్డెన్స్‌లో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 15న ఖమ్మంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా భారీ బహిరంగ సభకు వస్తున్నారని ఈ సభ విజయవంతం చేయాలని వారు కోరారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాషాయం జెండా రెపరెపలాడుతుందన్నారు. బీజేపీ పార్టీ ఎక్కడ ఉంది అని అన్నవాళ్లే ఈ రోజున ముక్కున వేలు వేసుకునే పరిస్థితి ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటి అమలుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రపంచ స్థాయిలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తున్నారన్నారు. తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే కాలంలో కేసీఆర్‌ను ఇంటికి సాగనంపడం ఖాయం అన్నారు. పినపాక నియోజకవర్గం నుండి అమిత్‌షా భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ, పున్నం భిక్షపతి, లింగంపల్లి రమేష్, జంపన సీతారామరాజు, ముస్కు శ్రీనివాసరెడ్డి, జాడి దేవేంద్రవరప్రసాద్, చిర్రా సరస్వతీ, ఈసాల వెంకటేశ్వర్లు, ఏనుగుల వెంకట్‌రెడ్డి, రవీంద్రనాథ్, సీతారాంనాయక్, కృష్ణవేణి, లాల్‌నాయక్, నాగమణి, రమేష్, దివ్యశ్రీ, కుంజా రామకృష్ణ పాల్గొన్నారు.

# వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం రాకుండా చర్యలు తీసుకోవాలి

**-సింగరేణి సంస్థ అత్యాధునిక**

**సాంకేతిక రంగంలో ప్రతిభ**

**-మణుగూరు ఏరియాలో**

**పర్యటించిన సింగరేణి డైరెక్టర్లు**

**ఎస్వీకే శ్రీనివాస్, జి.వెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13:*



వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని, పని ప్రదేశాల్లో రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్) ఎస్వీకే శ్రీనివాస్, డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వరరెడ్డిలు అన్నారు. మంగళవారం వారు మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత కేపీయూజీ మైన్‌ను సందర్శించి పరిశీలించారు. ఆ తర్వాత పగిడేరు గ్రామంలో పర్యటించి సింగరేణి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న జియో థర్మల్ పైలట్ ప్రాజెక్టు(20 కేడబ్ల్యూ)ను పరిశీలించారు. అనంతరం ఏరియా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి ఎలాంటి ఆటంకాలు జరగకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకుని బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించాలన్నారు. సింగరేణి సంస్థ అత్యాధునిక సాంకేతిక రంగాల్లో తన ప్రతిభ చాటుతుందన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శ్రీరాం ఇనిస్టిట్యూట్ ఫర్ ఇండ్స్టియల్ రీసర్చ్(న్యూఢిల్లీ) భాగస్వామయ్యంతో ప్రయోగాత్మకంగా జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భూగర్భం నుండి ఉబికి వచ్చే వేడి నీటి ద్వారా విద్యుత్ ఉత్పాదకత ప్రక్రియ ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎస్అండ్‌టీ ఫ్లాస్ ఆఫ్ మినిస్ట్రి ఆఫ్ కోల్ నుండి రూ.1.72 కోట్లు నిధులు మంజూరు ఇవ్వడం జరిగిందన్నారు. ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ డైరెక్టర్(పిపి) ఎన్.సుధాకర్‌రావు, ఏరియా అధికారులు డి.లలిత్‌కుమార్, జి.నాగేశ్వరరావు, నర్సి రెడ్డి, విజయ్‌పాల్, మధుబాబు, అబ్దుల్ షబ్బీరుద్దీన్, సర్వర్ నబీ, శ్రీరాం ఇనిస్టిట్యూట్ సైంటిస్ డాక్టర్ భూపేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి

**- మహిళా సంక్షేమ**

**దినోత్సవంలో ఎమ్మెల్యే హరిప్రియ**



ఇల్లెందు, ప్రభాతవార్త : రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఇల్లెందు పట్టణంలోని మార్కెట్ యార్డులో మహిళా సంక్షేమ దినోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నారని కొనియాడారు. ఉద్యమ సమయంలో ఏఏ సమస్యలు గుర్తించారో నేడు వాటిని అమలు చేస్తున్నారని అన్నారు. మహిళా వర్కర్ల స్థాయి నుంచి టీచర్ల స్థాయి వరకు వారి గౌరవాన్ని పెంచుతూ గౌరవ వేతనాన్ని పెంచినటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తు చేశారు. ఆనాటి ప్రభుత్వాలు ఎవరూ గుర్తించినటువంటి సందర్భాలు లేవని, నేడు గౌరవ ప్రదమైనటువంటి హోదా కల్పించి గౌరవ వేతనం ఇస్తున్నారని కొనియాడారు. కరోనా సమయంలో భయకుండా ఇంటి దగ్గరికి వెళ్లి సేవలు అందించిన ఘనత అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లదని ఎమ్మెల్యే అన్నారు. కడుపులో బిడ్డ మొదలైన దగ్గరి నుంచి వాళ్లు పుట్టేంతవరకు, పుట్టిన తర్వాత, మరల వారి పసకంగా ఎదుగుతున్నారా లేదా, మంచి పోషణతో ఎదుగుతున్నారా లేదా అనేసి చూస్తున్నటువంటి వారు ఎవరైనా ఉన్నారా అంటే వారే అంగన్వాడీకి సంబంధించిన వారని, వైద్యులు అనేక సేవలు చేస్తున్నారని తెలిపారు. మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, యువతుల భద్రత కోసం ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను మాటల్లో కాకుండా చేతల్లో చూపించిన ఘనత కూడా బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఆడబిడ్డ పెళ్లికి సహాయం దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.1,00,116 ఇస్తున్నారని సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బాల్య వివాహాలను అరికట్టడానికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని వివరించారు. మహిళా శిశు సంరక్షణకు కేసీఆర్ కిట్, అమ్మఒడి న్యూట్రిషన్ కిట్ పథకాలను ప్రవేశపెట్టారని, దేశంలో లేని సంక్షేమ పథకాలు రాష్ట్రం అమలు అవుతున్నాయని అందరూ గుర్తించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆంగోత్ బిందు, జిల్లా సీడీపీవో లక్ష్మీ ప్రసన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బర్మావత్ లాల్‌సింగ్, డీసీసీబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, కమీషనర్ అంకుషావలి, తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో బాలరాజు, మున్సిపల్ పాలకవర్గం, అధికారులు, నాయకులు, మెప్మా సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

ఇల్లెందు, ప్రభాతవార్త :



ఇల్లెందు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా నిర్మిస్తున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మంగళవారం పరిశీలించారు. గ్రంథాలయ భవనాన్ని రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్నారు. పనులు నాణ్యతతో ఉండాలని ఇంజనీరింగ్ అధికారుల్ని ఆదేశించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, 11వ వార్డు కౌన్సిలర్ జేకే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో అప్రెంటీస్ షిప్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం : జీఎం

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఐటీఐ పూర్తి చేసిన వారికి అప్రెంటీస్ షిప్‌లో చేరడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జీఎం ఎం.షాలేమురాజు తెలిపారు. ఏరియాలో ఐటీఐలో వివిధ ట్రేడ్లలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సింగరేణిలో ఒక సంవత్సరం పాటు అప్రెంటీస్ షిప్ చేసుకొనుటకు సింగరేణి యాజమాన్యం దరఖాస్తులను ఆహ్వానించిందన్నారు. అప్రెంటీస్ షిప్ చేసుకొనేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు 18 నుంచి 33 ఏళ్లలోపు వయసు కలిగి ఉండాలని జనరల్ అభ్యర్థులు 18 నుంచి 28 ఏళ్ల లోపు వయస్సు కలిగి ఉండాలని పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను ముందుగా ప్రభుత్వ వెబ్‌సైట్, సింగరేణి వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వెబ్‌సైట్ దరఖాస్తుతో పాటు సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను జతచేసి స్థానిక సింగరేణి ఇల్లెందు ఏరియాలోని ఎంవీటీసీ కార్యాలయంలో ఈ నెల 30వ తేదీ లోపు అందజేయాలని తెలిపారు. వివరాల కోసం ఎంవీటీసీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## సబ్సిడీతో రైతులకు విత్తనాలు అందించాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : రైతులకు సబ్సిడీతో విత్తనాలు, పురుగు మందులు అందించాలని కోరుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లెందు డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యదల్లపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు పెరిగిపోవడానికి, గిట్టుబాటు ధరలు రాకపోవడానికి రైతులు అప్పుల పాలవ్వడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనుసరిస్తున్న విధానాలే కారణమన్నారు. తక్షణమే రూ.లక్ష రుణమాఫీని వడ్డీతో సహా ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల రమేష్, ఏఐకేఎంఎస్ మండల నాయకుడు కిన్నెర రాజయ్య, యదల్లపల్లి ధర్మయ్య, మోకాళ్ల ముత్తయ్య, లింబ, నాగభూషణం, రాంసింగ్, కిన్నెర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

టేకులపల్లి, ప్రభాతవార్త: బహుజన సమాజపార్టీ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఆ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జీ బదావత్ ప్రతాప్ మంగళవారం తెలిపారు. టేకులపల్లి బీఎస్పీ మండల అధ్యక్షులుగా పునెం రామస్వామిదొర, మండల కార్యదర్శిగా కాళ్ల రంజీత్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. బహుజన సిద్ధాంతాన్నికి ఆకర్షితులై డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేస్తున్న కఠోర శ్రమను చూసి పార్టీ బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జీ బదావత్ ప్రతాప్ మాట్లాడుతూ దేశ జనాభాలో 85శాతం కంటే ఎక్కువ ఉన్న బహుజనులు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని, ఈ



జాతులను ఏకం చేసి రాబోయే కాలంలో బహుజన రాజ్యం కోసం కృషి చేస్తామని సమసమాజ స్థాపన చేసి అందరికీ సమాన రాజకీయ సామాజిక ఆర్థిక పరిస్థితిలో రావడానికి బహుజన సమాజ్ పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు. ఇల్లందు గడ్డమీద కచ్చితంగా నీలిజెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లేతకుల కాంతారావు, పల్లె ప్రశాంత్, బిసి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిడి నత్యనారాయణదొర, రాజు, బదావత్ వాసు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల శంఖారావం ఖమ్మం నుంచే ప్రారంభం

**- విలేకరుల సమావేశంలో**

**బీజేపీ మాజీ ఎంపి**

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : తెలంగాణలోని పది ఉమ్మడి జిల్లాల్లోకంటే ఖమ్మం ఉమ్మడి జిల్లా భిన్నమైందని దీన్ని గుర్తించిన భారతీయ జనతా పార్టీ కేంద్ర అధిష్ఠానం ఇక్కడి నుంచే ఎన్నికల శంఖారావాన్ని మోగించేందుకు సిద్ధమైందని బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ మోహన్‌రావు తెలిపారు. మంగళవారం ఇల్లెందు పట్టణంలోని రామ్‌దేవ్ బాబా మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ నిర్వహించిన సర్వేలో తెలంగాణలోని పది జిల్లాల్లో కంటే ఖమ్మం జిల్లాలోనే ప్రధాని మోదీ, హోమ్ మంత్రి అమిత్‌షాలపై చర్చ కొనసాగుతుందని దీన్ని గుర్తించిన అధిష్ఠానం



ఇక్కడ ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు సభలు, సమావేశాలు నిర్వహించి ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమవుతుందని తెలిపారు. ఈ క్రమంలోనే ఈనెల 15వ తేదీన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటన విజయవంతం చేసేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి దాదాపు లక్ష మంది ప్రజలను తరలించేందుకు సిద్ధమవుతున్నామన్నారు. ఎన్నికల సమయంలో కొత్తగూడెం జిల్లాలో ప్రధాని మోదీ పర్యటిస్తారని మోహన్‌రావు వివరించారు. అమిత్‌షా పర్యటన కార్యకర్తలు బీజేపీ అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రాజవర్ధన్, మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని), ఉపాధ్యక్షుడు సోమసుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపీకృష్ణ, అధికార ప్రతినిధి రామచంద్రనాయక్, పట్టణ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఓబీసీ సెల్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రం అశ్వారావుపేటలో మంగళవారం మహిళ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గిరిజనభవన్‌లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరారావు హాజరయ్యారు. కాగా ఆయనకు మహిళలు ఘన స్వాగతం






పలికారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మహిళల ఆర్థికాభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషిచేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ స్టాల్స్ ప్రదర్శన, బతుకమ్మ ఆటలు, కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. కాగా పలు శాఖల్లో పనులు చేస్తున్న మహిళా అధికారులను, సిబ్బందిని సభలో ఘనంగా శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి డిఆర్‌డిఓ మధుసూధన్‌రాజు, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సిడిపిఓ రోజారాణి, ఎడిఎ అఫ్జల్‌భేగం, సూపర్‌వైజర్‌లు, బిఆర్ఎస్ నాయకులు బండి పుల్లారావు, మోహన్‌రెడ్డి, సోయం ప్రసాద్, సిఐ బాలకృష్ణ, అంగన్‌వాడీ




టీచర్‌లు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు పంపిణీ



అశ్వారావుపేట రూరల్, జూన్ 13 ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా మంజూరి కాబడిన పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్‌లను స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కొరకు అన్నిరకాల వసతులను కల్పిస్తుందని, ప్రభుత్వ విద్య బలోపేతానికి విశేషంగా కృషిచేస్తూందని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నేడు విద్యను అందజేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నర్సింహారావు, రాంబాబు, బాలస్వామి, రామిరెడ్డి, నాగేశ్వరావు, పురుషోత్తం, ప్రసాద్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకరాచార్యులు కవితలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

అశ్వారావుపేట టౌన్, జూన్ 13 ప్రభాతవార్త:



స్థానిక కవి, రచయిత డాక్టర్ సిద్దాంతవు ప్రభాకరాచార్యులు కవితలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడ్డాయి. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన సాహిత్య దినోత్సవ వేడుకల్లో జరిగిన కవి సమ్మేళనంలో ప్రభాకరాచార్యులు చదివిన కొత్త ఆశలవైపు అనే కవిత రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాబడింది. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ నుండి ప్రభాకరాచార్యులు అందుకున్నారు. 170 కవితలు ఈ పోటీలో పాల్గొనగా 9మంది రచనలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. తన కవిత రాష్ట్రస్థాయికి ఎంపిక చేసిన న్యాయ నిర్ణేతలకు ఈ సందర్భంగా ప్రభాకరాచార్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్రాంత ప్రధానోపాధ్యాయుడి మృతికి సంతాపం

నడిగూడెం, జూన్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు గడ్డమీది మల్లయ్య మృతికి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు సంతాపం తెలిపారు. మంగళవారం మృతుడు పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో టి. రంగారెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి అంజయ్య, ఉపాధ్యక్షులు తూము వెంకటేశ్వరరావు, ప్రచార కార్యదర్శి గుండు అనంతరాములు, జిల్లా కౌన్సిలర్ రాంపల్లి వెంకటేశ్వర్లు, బాలాజి, అప్పిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళారులకు నో ఎంట్రీ

దమ్మపేటరూరల్,జూన్ 13 ప్రభాతవార్త :



బిసి కులాల కోసం ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని పొందుటకు లబ్దిదారులకు కావాలసిన కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రములను నేరుగా తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి ఎవరికి వారు తమ పనులను చేయించుకోవచ్చునని తహశీల్దార్ స్వామి మంగళవారం తెలిపారు. కొంతమంది అమాయకులైన బిసి కులస్థులకు కొందరు ముఠాగా చేరి సంబంధిత పత్రాలను చేపిస్తామంటూ దళారీ వ్యవస్థకు శ్రీకారం చుట్టబోయారన్న సమాచారం తహశీల్దార్ కు చేరగానే వెంటనే స్పందించారు. కార్యాలయంలో ఎటువంటి దళారీ వ్యవస్థకు చోటులేదని, ఎప్పుడైనా కార్యాలయ పనిసమయంలో లబ్దిదారులు సిబ్బందితో తమపనులు చేసుకోవాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. తాత్కాలికంగా ఆన్‌లైన్ నెట్ వర్క్ సమస్య ఉండటంతో కాస్తంత ఆలస్యం అవుతుందే తప్ప, మరేవిధమైన సమస్యలు తమ కార్యాలయం నుండి ఉండవని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరూ ప్రభుత్వ పధకాలను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా బిసి లందరూ ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు.

## మా ఆడబిడ్డకు అరుదైన పురస్కారం



దమ్మపేటరూరల్,జూన్ 13 ప్రభాతవార్త :

భద్రాద్రి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా మండలంలోని పట్వారిగూడెం గ్రామానికి చెందిన నంగెడ్ల కనకదుర్గకు అరుదైన పురస్కారం దక్కింది. మంగళవారం జిల్లా కేంద్రంలో కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ముఖ్యఅతిధులుగా విచ్చేసిన మహిళా సాధికారిత సభలో లక్ష్మీపురం ఐసిడియస్ పివో గా విధులు నిర్వహిస్తున్న దమ్మపేట మహిళకు గౌరవ ఉత్తమ మహిళా పురస్కారం రావడం అభినందనీయమని జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా పట్వారిగూడెం లో పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మహిళా సాధికారత కార్యక్రమంలో కనకదుర్గ ను ఎంపిక చేయడం పట్ల స్థానిక నాయకులు కొందరు హర్షం వ్యక్తం చేశారు. వారిలో యంపిపి సోయం ప్రసాద్,వైస్ యంపిపి దారా మల్లికార్జునరావు,జిల్లా రైతుబంధు అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, పశువైద్యాధికారి మన్యం రమేష్‌బాబు,సర్పంచ్ వెంకటేశ్వరరావు,ఉపసర్పంచ్ దారా యుగంధర్, ప్రెసిడెంట్ చైర్మన్ లు నాగార్జున,చిక్కాల శ్రీనివాసరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, పైడి సాయికుమార్, బొల్లికొండ ప్రభాకర్,రాయల నాగేశ్వరరావు,దమ్మపేట సిడిపివో జ్యోతి, ఐసిడియస్ ఉపాధ్యాయులు, ఆయాలు ఉన్నారు.




## ముగిసిన వాలీబాల్ పోటీలు



అశ్వారావుపేట రూరల్, జూన్ 13 ప్రభాతవార్త:

మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలు మంగళవారంతో ముగిసాయి. ముగింపు కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రధమ బహుమతి రూ.10వేలు నెమలిపేట జట్టుకు, ద్వితీయ బహుమతి రూ.5వేలను జగన్నాధపురం జట్టుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంగాల పరిమేష్, సొసైటీ చైర్మన్ నిర్మల పుల్లారావు, బిఆర్ఎస్ నాయకులు నులకాని శ్రీనివాసరావు, చందా లక్ష్మి నర్సయ్య, ఆకుల శ్రీను, చందు ముసలయ్య, ఆకుల రమేష్, రామారావు, వెంకన్న, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఆయిల్‌ఫాం రాష్ట్ర సదస్సు




అశ్వారావుపేట రూరల్, జూన్ 13 ప్రభాతవార్త:

అశ్వారావుపేటలో మంగళవారం జరిగిన ఆయిల్‌ఫామ్ రైతు సంఘ సదస్సు విజయవంతమైంది. ఈ సమావేశంలో రైతుసంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనా వైఫల్యాలు రైతులకు శాపంగా మారిందని అన్నారు. మన దేశంలో వంట నూనెల వాడకం 2.40కోట్లల టన్నులు ఉంటే 9లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసుకుంటున్నామని మిగతాది ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోవడానికి రూ.80వేల కోట్లు వ్యయం చేస్తుందని తెలిపారు. ఆయిల్‌ఫాంకు గిట్టుబాటు ధర కావాలన్నా, మద్దతు ధర లభించాలన్నా సాగుదారుల ఐకన కార్యాచరణే మార్గమని అన్నారు. పామాయిల్ రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ మంత్రులను కలిసి సాగుదారుల సమస్యలు, గెలల గిట్టుబాటు, మద్దతు ధర రాబట్టడానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు పోతినేని సుదర్శనరావు, కొక్కెరపాటి పుల్లయ్య, కాసాని ఐలయ్య, అన్నవరపు కనకయ్య, రమేష్, అశోక్‌రెడ్డి, రాంబాబు, అన్నవరపు సత్యనారాయణ, మహేశ్వరరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయానికి పోటెత్తిన ధరఖాస్తుదారులు

కోదాడ రూరల్, జూన్ 13 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ రుణాలకు ధరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన కుల, ఆదాయ ధృవపత్రాల కోసం ప్రజలు పెద్ద ఎత్తున కోదాడ తహసీల్దార్ కార్యాలయానికి తరలివస్తున్నారు. ఈ నెల 20వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉన్నందున కుల, ఆదాయ ధృవపత్రాల కోసం ప్రజలు మీ సేవా కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. ధృవపత్రాల జారీకి మరింత ఆలస్యం అవుతున్నందున రుణాల ధరఖాస్తు గడువును పెంచాలని పలువురు కోరుతున్నారు.

# ఐటి కమిషనర్ మండలంలో విస్తృత పర్యటన

కారేపల్లి, (ప్రభాతవార్త), జూన్ 13

తెలంగాణ రాష్ట్ర ఆదాయ పన్ను శాఖ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు ఉసిరికాయలపల్లి పంచాయతీలో గల కోటమైసమ్మ దేవాలయంలో పూజారి కైలాస్‌శర్మ పర్యవేక్షణలో నిర్వహించిన



ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు సీతారాంపురంలో సొసైటీ డైరెక్టర్ తోటకూరి రాంబాబు ఇటీవల ద్వి చక్ర వాహన ప్రమాదానికి గురికావడంతో ఇంటికివెళ్లి పరామర్శించారు ఉసిరికాయలపల్లి జాల సాంబ భార్య ఇటీవల అనారోగ్యంకు గురికావడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు బాగ్యనగర్‌తండాకు చెందిన జర్పల శ్రీరాం



కుమారుడి వివాహానికి వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. మేకల తండాకు చెందిన బానోతు బావ్‌సింగ్ కుమారుడు నరేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు గేటుకారేపల్లికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చెరుకూరి వెంకటేశ్వర్లు భార్య నాగమ్మ అనారోగ్యానికి గురికావడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు అదేవిధంగా విశ్వనాధపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు తాతా శ్రీనివాసరావు తండ్రి గురవయ్య ఇటీవల వడదెబ్బకు మరణించటంతో కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ప్రధానకార్యదర్శి ఇస్లావత బన్సీలాల్, వైస్ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్,నాయకులు అజ్మీర వీరన్న, అడపా పుల్లారావు, దమ్మాలపాటి ప్రసాద్, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, ఎంపిటిసిలు దారావత



పాండ్యానాయక్, మూడు జ్యోతి మోహన్, సర్పంచ్ బానోతు కుమార్, సొసైటీ డైరక్టర్లు మర్సకట్ల రోశయ్య,దేగల ఉపేందర్, సోషల్ మీడియాకన్వీనర్ భూక్యా రాంకిషోర్‌నాయక్, జూపెల్లి రాము, బానోతు కోటి, రూప్లా, వీరన్న (చక్రం), కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దాసాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు

వైరా,జూన్13,(ప్రభాతవార్త):

వైరా ప్రాజెక్ట్ అలుగుల వద్ద ఉన్న దాసాంజనేయ స్వామి ఆలయంలో వైరా మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ దంపతులు వరుచూరి కోదండరామయ్య, వీరకుమారి దంపతులు మంగళవారం ఆలయంలో పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తర పూజలు నిర్వహించారు. గోత్రనామాలతో పూజలు చేసిన అనంతరం ఆలయ పూజారి ఆదిత్యశర్మ తీర్థప్రసాదాలు భక్తులకు అందించి ఆశీర్వదించారు. పూజా కార్యక్రమాలకు దాసాంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి అనుమోలు రామచంద్రం రూ.5వేలు విరాళంగా కమిటీకి అందించారు. అనంతరం మిషన్ భగీరథ ప్రాజెక్ట్ దగ్గర 4వ తారీఖున జరిగిన స్విమ్మింగ్ పోటీల్లో నూతి





అనంతరాములు స్మారక ఫస్ట్ లెవెల్ స్విమ్మింగ్ లెర్నర్స్ అచీవ్‌మెంట్ అవార్డులను కౌన్సిలర్ మాదినేని సునీత సర్టిఫికెట్స్‌ను మెడల్స్‌ను విద్యార్థిని, విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా మాదినేని సునీత మాట్లాడుతూ ఆరోగ్యపరంగా స్విమ్మింగ్ అన్ని రకాలుగా ఉపయోగపడుతుందని అన్నారు. చిన్నారులు స్విమ్మింగ్ నేర్చుకొని ఫస్ట్ లెవెల్ అవార్డులు తీసుకోవడం ఆనందదాయకమని ఆమె అన్నారు. చిన్నారులకు స్విమ్మింగ్ నేర్పించడం పట్ల స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చింతనిప్పు వెంకటేశ్వరరావు, దాసాంజనేయస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు ఊరుకొండ వెంకటేశ్వరరావు, ఊరుకొండ శ్రీనివాసరావు, బండారుపల్లి రవీంద్రబాబు, పాలెపు సైదులు, చావా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ఎంఎల్ఏ మండలంలో పర్యటన



కారేపల్లి, (ప్రభాతవార్త), జూన్ 13

సింగరేణి మండలం దుబ్బతండాలో మంగళవారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం దుబ్బతండాలో ఇటీవల అనారోగ్యానికి గురైన మూడు భీముడు కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేసారు. ఈ కార్యక్రమాలలో అనుమకొండ రమేష్, గద్దం వెంకన్న, వాంకుడోతు జగన్ నాయక్, రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## జాబితాలో లేని రైతులకు ఆర్వోఎఫ్ పట్టాలు ఇవ్వాలని వినతి



కారేపల్లి, (ప్రభాతవార్త), జూన్ 13

సింగరేణి మండలం ఉమ్మడి మాణిక్యారం పంచాయతీ పరిధిలోని ఊటుకూరు, గాదెపాడు బీట్‌లోని దాదాపు 30 మంది రైతులకు ఆర్ ఓ ఎఫ్ పట్టాలివ్వాలని కోరుతూ ఎంఆర్ఓ శ్రీనివాసరావు, ఎంపిడివో కార్యాలయంలో సూపరింటెండెంట్ మంగవతిలకు మాణిక్యారం సర్పంచ్ భూక్యా రంగారావు, ఎర్రబోడు సర్పంచ్ కురసం సత్యనారాయణలు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊటుకూరు గాదెపాడు బీట్‌లోని గత నవంబర్ నెలలె ఎఫ్ ఆర్‌సి కమిటి పంచాయతీ కార్యదర్శి పారెస్ట్ బీట్ ఆఫీసరు సమక్షంలో సర్వే జరిగించన్నారు అయితే ఊటుకూరు, గాదెపాడు బీట్‌లోని పోడు రైతులకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఆర్ ఓ ఎఫ్ జాబితాలో 30 మంది రైతుల పేర్లు రాలేదన్నారు ఎన్నో సంవత్సరాలుగా పోడు సాగుచేసుకుంటున్న నిరుపేద రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని 30 మంది రైతులకు పట్టాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో దారావత్ వికాస్,అజ్మీర సంజీవవర్మ తదితరులు పాల్గొన్నారు అనంతరం సర్పంచ్‌లు పారెస్ట్ అధికారులతో ఈ విషయమై మాట్లాడారు.

## నేడు ఆరోగ్య దినోత్సవం

వైరా,జూన్13,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైరా నియోజకవర్గస్థాయి తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ ఉదయం 9గంటలకు కమ్మవారి కళ్యాణ మండపంలో పాల్గొంటారని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు తెలిపారు. వైరా మండల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, బిఆర్ఎస్ కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఓ ప్రకటనలో తెలిపారు.

## ఫిజియోథెరపి సేవలు ప్రారంభం



వైరా,జూన్13,(ప్రభాతవార్త):

స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలోని భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల కేంద్రం నందు మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం నుండి ఫిజియోథెరపి సేవలు తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం భవిత కేంద్రం వైరా నందు ఫిజియోథెరపి క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, పాక్షిత పక్షవాతంతో చలన సంబంధమైన, బహుళ వైకల్యంతో బాధపడే పిల్లలందరూ ఈ ఫిజియోథెరఫి సేవలను ఉచితంగా వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ జి.వసంత, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శాంతకుమారి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.స్వప్న, ప్రత్యేక ఉపాధ్యాయులు టి.రవి, వి.అజిత, ఉపాధ్యాయ బృందం, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జిగా డాక్టర్ సంపత్‌నాక్

వైరా,జూన్13,(ప్రభాతవార్త):



ఉస్మానియా విద్యార్థి, ఉస్మాన్ విద్యార్థి నాయకుడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఎన్నో కేసుల్లోజైలు జీవితాన్ని అనుభవించిన ఉద్యమ కెరటం డాక్టర్ సంపత్‌నాయక్‌ని జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో వైరా నియోజకవర్గాన్ని ఇంచార్జిగా డాక్టర్ సంపత్‌నాయక్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని పవన్‌కళ్యాణ్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా సంపత్‌నాయక్ మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్‌కి తనపై ఉన్న నమ్మకాన్ని కృతజ్ఞత తెలుపుకుంటూ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నాకు ఇంతటి మంచి అవకాశం కల్పించిన పవన్‌కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ వైరా నియోజకవర్గ ప్రజలకు ఇక నుండి అందరికి సాధ్యమైనంత వరకు అందుబాటులో ఉంటానని వారి కష్టాలపై అన్ని విధాలుగా పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉంటానని, త్వరలో వైరా నియోజకవర్గంలో పార్టీ ఆఫీస్‌ని ప్రారంభించి వైరా నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని తెలియజేశారు. అదేవిధంగా వైరా నియోజకవర్గం మొత్తం త్వరలో పర్యటిసూనత ప్రజల కష్టాలను తెలుసుకుంటూ ముందుకు సాగుతూ భవిష్యత్తు కార్యచరణ మరికొన్ని రోజుల్లో తెలియజేస్తానని సంపత్‌నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకులు కట్ల రామకృష్ణ, శ్రీకాంత్, శివకృష్ణనాయుడు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

## మహిళా సంక్షేమ దినోత్సవంలో ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, జూన్ 13, ప్రభాతవార్త: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం మహిళా దినోత్సవ సంబరాలను





సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలులో నిర్వహించిన సమావేశానికి మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి న్యూట్రిషన్ కిట్, గ్రామీణ పేదరిక నిర్మూలణ సంస్థ మహిళా సంఘాల చీరలు, వివిధ ఆహార ఉత్పత్తులతో ఏర్పాటు స్టాల్స్ ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరిశీలించి ఐసిడిఎస్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమానికి ముందుగా ఐసిడిఎస్ ఉద్యోగులు మిల్లెట్లతో తయారు చేసిన కేక్ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఆడపిల్లల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, దశాబ్ది కాలంలో మహిళా సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తూ మహిళలకు కొండంత బరోషా కల్పించిందన్నారు. నియోజకవర్గంలోని 1700 మంది ఒంటిరి మహిళలకు ప్రభుత్వం ఏటా రూ. 5 లక్షలు అందిస్తూ అండగా నిలిస్తుందన్నారు. స్వయం సహాయక సంఘాలకు రూ. 3 వేల 700 కోట్ల రుణాలు అందించి వారి స్వాలంబన దిశగా తోడ్పాటునిస్తందన్నారు . ఆడపిల్ల పుట్టగానే కేసీఆర్ కిట్ పథకంతో ప్రారంభించి పెండ్లి సమయానికి కళ్యాణ లక్ష్మీ పథకంతో ప్రతి మహిళకు ప్రభుత్వం సహాయం అందిస్తుందన్నారు,. ఐడిసిడిఎస్ లో అంగన్‌వాడీ టీచర్ల, హెల్పర్ల నియామకాల విషయంలో గతంలో ఎమ్మెల్యేల ప్రమేయంతో జరిగేవని, నేడు కేసీఆర్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే లు జోక్యం లేకుండా ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు కల్పిస్తుందని, దీంతో ఏ రాజకీయ పారీల ప్రమేయం లేకుండా న్యాయం జరుగుతుందన్నారు. ఇలా ప్రభుత్వం ఒంటరి మహిళ దగ్గరి నుంచి డ్వాక్రా, స్వయం సహాయక సంఘాలు తదితర శాఖలకు సంబంధించిన మహిళలకు ప్రభుత్వం ఈ పదేళ్ల కాలం నుంచి అండగా ఉంటూ వారికి బరోషా కల్పిస్తూ వస్తుందన్నారు. అనంతరం మరియు ఉత్తమ మహిళా ఉద్యోగులను, మహిళా ప్రజా ప్రతినిధులు ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి శాభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ సీహెచ్ సూర్యనారాయణ, తహసీల్దార్ టి. శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, కమిషనర్ కె. సుజాత, ఎంపీపీలు దొడ్డా హైమావతి శంకర్‌రావు, లక్కినేని అలేఖ్య,ఎఫ్‌డిఓ మంజుల, ఐసిడిఎస్ పీవో కొండమ్మ, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హేమలత, ఎంపిడిఓ సీహెచ్. సుభాషిణి, కౌన్సిలర్లు ఎ. విజయ నిర్మల, వీరపనేని రాధిక బాబి, కంటె నాగలక్ష్మీ, మట్టా ప్రసాద్, గ్రాండ్ మౌలాలి, షేక్. చాంద్‌పాసా, జెడ్పిటీసీ కె. రామారావు,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు,బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, పలుశాఖల మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబైన ఏరియా హాస్పిటల్

సత్తుపల్లి, జూన్ 13, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలోని ఏరియా ఆస్పత్రిని హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకణలు చేయించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ తొమ్మిదేళ్ల కాలంలో వైద్య రంగంలోసాధించిన ప్రగతిని నేడు లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలులో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ప్రగతి నివేధికను వైద్యులు నివేదించనున్నారు, ఈ కార్యమ్రంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరవుతున్నట్లు ఏరియా ఆస్పత్రిని



హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

## గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడుకు పట్టాలివ్వాలి

పెనుబల్లి, జూన్ 13, ప్రభాతవార్త అనేక సంవత్సరాల నుంచి పేద గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడుకి, సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో పెనుబల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు, జాజిరి శ్రీనివాసరావులు మాట్లాడుతూ గ్రామ సభల్లో సర్వే చేసిన తరువాత ఆమోదించిన తీర్మానం ప్రకారం ప్రతి గిరిజనుడికి పోడు సాగుదారు పట్టాలు ఇవ్వవల్సి ఉండగా, చాలా మందికి పట్టాలు రాకుండా సగం మంది పేర్లు మాత్రమే వచ్చాయని, పార్థసారథిపురంలో 19 మంది పేర్లు, కొత్త లంకపల్లి, గొల్లగూడెంలో 16 పేర్లు, బ్రహ్మాలకుంటలో17 మంది పేర్లు లేకుండా చేశారని వారందరికీ పోడు పట్టాలు ఇవ్వాలని లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు అవుతున్నా శతాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటూ పేదలకు అన్యాయం చేస్తున్నారని, పేద గిరిజనులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని




హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, మండల కమిటా సభ్యులు మిట్టపల్లి నాగమణి, కంటే సత్యం, సింగిశాల ప్రసాద్, కుంజా రాములు, కలకోట అప్పారావు, రాజులు, పద్మం వెంకటేశ్వరరావు, పోతిని సత్యనారాయణ, కుమార్, సున్నం నాగేశ్వరరావు, సున్నం శివ, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బడుగుల లింగయ్య యాదవ్ పుట్టిన రోజు వేడుకలు

నకిరేకల్, జూన్13, ప్రభాతవార్త: సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, మరియు పట్టణ అధ్యక్షులు యలపురెడ్డి సైదిరెడ్డి, మరియు కౌన్సిలర్లు పార్టీ ముఖ్య కార్యకర్తలు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.






## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

తల్లాడ, జూన్ 13, ప్రభాతవార్త ఏన్కూరు సబ్ స్టేషన్ ఆవరణలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ ఎఈ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తల్లాడ సబ్ డివిజన్ పరిధిలోని ఏన్కూరు, తల్లాడ, కుర్నవల్లి సెక్షన్‌లో ఉన్నటువంటి వినియోగదారులు విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మార్చటం, వోల్టేజి హెచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చటం, నూతన సర్వీస్‌ల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడకాన్ని కన్నా హెచ్చు మొత్తంలో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి వ్రాత పూర్వకంగా తమ ఫిర్యాదు అందించి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వెంగన్నపేటలో ముందస్తు వరి సాగుపై అవగాహన



తల్లాడ, జూన్ 13, ప్రభాతవార్త మండల పరిధిలోని వెంగన్నపేట గ్రామంలో ముందస్తు వరి సాగుపై మంగళవారం మండల వ్యవసాయ అధికారి యం.డి. తాజుద్దీన్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు మూడు సంవత్సరాల నుండి యాసంగి కాలంలో వేసిన వరి, ఇతర ఆరుతడి పంటలకు కోత దశలో అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురుగాలుల వలన నష్టం జరుగుతుందని, ఈ నష్టాలను అధిగమించటానికి వానాకాలం వరి పంటను ముందస్తుగా సాగు చేసి పంట కోతలను అక్టోబర్ మూడవ వారం నుండి నవంబర్ మొదటి వారం లోపు పూర్తి చేసుకోగలిగినట్లయితే రెండో పంట సాగుకు నేల తయారికి అనుకూలమైన సమయం ఉంటుందన్నారు. యాసంగి వరి నారుమడులను నవంబర్ 15 నుండి 20 మధ్యలో చేపట్టినట్లయితే మార్చి చివరి వరకు లేదా ఏప్రిల్ మొదటి వారంలో పంట కోతలను పూర్తి చేసుకోవచ్చాన్నారు. నీటి వసతులను బట్టి మధ్య, స్వల్పకాలిక వరి రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపేట రైతులు అనుమోలు వెంకట రామారావు, అనుమోలు నాగేశ్వరరావు, తొండపు ప్రసాద్, లగడపాటి మాధవరావు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జేవీఆర్ ఓసీలో మజ్జిగ ప్యాకెట్లను కొనసాగించండి

సత్తుపల్లి, జూన్ 13, ప్రభాతవార్త:



సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు గనిలో సింగరేణి సంస్థ వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా ఇస్తున్న మజ్జిగ ప్యాకెట్ల గడువు బుధవారంతో ముగియనుండటంతో ఎండ తీవ్రత ఎక్కువుగా ఉన్న దృష్ట్యా కొనసాగించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో జేవీఆర్ ఓసీ మేనేజర్ నర్సింహారావును కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే డిప్టేషన్ పై వచ్చిన ఉద్యోగులకు ఎండ తీవ్రత దృష్ట్యా వారికి కూడా వాటర్ బాటిల్స్‌ను ఇవ్వాల్సిందిగా ఆ సంఘం నాయకులు మెమోరండం అందజేయడం జరిగింది. మేనేజర్‌ను కలిసిన వారిలో ఇంచార్జి ఫిట్ సెక్రటరీ తాడూరి ఉపేంద్రచారి, తీగల క్రాంతి కుమార్, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ బి.వి. సత్య రమేష్‌బాబు, వర్క్ ఇన్స్‌పెక్టర్ అఖిల్, మైనార్టీ నాయకులు సర్వర్ , యూసఫ్, సీనియర్ నాయకులు గనపనేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి అభిమానులకు దిశా నిర్దేశం చేసిన కోరం,మల్లిబాబు యాదవ్



*కామేపల్లి, జూన్ 13 (ప్రభాతవార్త):*
మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పార్టీలో చేరికపై 2,3రోజుల్లో ప్రకటిస్తారని, శ్రీనన్న ఏ నిర్ణయం తీసుకున్నా, మనమంతా వర్గాలకతీతంగా, ఏకతాటిపై నిలబడాలని కార్యకర్తలకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రికొత్తగూడెం జడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు.పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజకీయ నిర్ణయం నేపథ్యంలో పొంగులేటి ముఖ్య అనుచరుడు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో పొంగులేటి ముఖ్య అనుచరులు, అభిమానుల సమావేశం మంగళవారం జరిగింది.సమావేశంలో కోరం కనకయ్య, మేకల మల్లిబాబు యాదవ్‌లు మాట్లాడిన తీరు చూస్తే మళ్ళీ పాత గూటికి కాంగ్రెస్ పార్టీకే చేరుతున్నారని తెలుస్తోంది.టీఆర్ఎస్, టీడీపీ, సీపీఐ పార్టీల నుంచి భారీగా చేరికలు జరుగుతున్నాయని, అందరూ కలిసికట్టుగా పాత, కొత్త అని తేడా లేకుండా వర్గాల కతీతంగా పనిచేయాలని, బీఆర్ఎస్ పార్టీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని నమ్మకద్రోహం చేసిందని ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో అజ్మీర పాప్యానాయక్, గురవయ్య, అజ్మీర మంగీలాల్, ముత్తబోయిన రామ్మూర్తి, పరంశెట్టి సాంబయ్య, కె.వెంకన్న, తడికమళ్ళ ప్రసాదు, ముత్తబోయిన సతీష్, ఎస్.వీరబాబు, కె.బిక్షమయ్య, ఎస్.నరేష్, భూక్యా రాంజీ, రాజేష్, జరపల భాస్కర్, బట్టు పెంట్యా, వడ్లకొండ సోమయ్య, బేతి గోపి, చలమర్ల మధు, శ్రీను, ఎదుళ్ళ నర్సింహారావు, దాసరి గురేష, బి.నర్సింహానాయక్, పి.ప్రసాద్, బానోత్ వీరన్న, తేజావత్ రాందాస్,మేకల మల్లికార్జునరావు, తురక రవి, బండి నాగరాజు, మేకపోతుల మహేష్, తిరుమలకొండ బాబు, తొండాల ముత్తయ్య, శీలం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య



*కామేపల్లి, జూన్ 13 (ప్రభాతవార్త):*
ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తుందని కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అన్నారు. ముచ్చర్ల,జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను సర్పంచ్ చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు విద్యలో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు, పెసర ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఎంపిడివో కె.విజయభాస్కరరెడ్డి,ఎపివో ఎ.శ్రీరాణి ఇజిఎస్,హరితహారం,దశాబ్ది ఉత్సవాల అమలును సర్పంచ్ లూసీ తో సమీక్షించారు.

## చేనేత బీమా ధృవీకరణ పత్రాల అందజేత

*చౌటుప్పల్, జూన్ 13 (ప్రభాతవార్త)*
చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చౌటుప్పల్ చేనేత సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ కందగట్ల భిక్షపతి అన్నారు. నేతన్న బీమా సామూహిక జీవిత బీమా పథకం కింద లబ్దిదారులకు మంజూరు అయిన బీమా ధృవీకరణ పత్రాలను మంగళ వారం చేనేత సహకార సంఘం ఆవరణలో అందజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గుర్రం నర్సింహా, గోశిక స్వామి, వనం ధనుంజయ్య, వల్ల నర్సింహా, కాటబత్తిని బీమయ్య, కందగట్ల విఠల్, వనం జయశ్రీ తదితరులున్నారు.

## గరిడేపల్లి పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎంఈవో



*కామేపల్లి, జూన్ 13 (ప్రభాతవార్త) :*
విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని విద్యారంగంలో రాణించాలని మండల విద్యాశాఖాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు,సర్పంచ్ దారావత్ రాంజీనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు.కామేపల్లి మండలం గరిడేపల్లి పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, పాఠశాల పరిసరాలు, మన ఊరు – మన బడి పనులను పరిశీలించారు.అదే విధంగా నూతనంగా పాఠశాలలో ప్రవేశంకు వచ్చిన విద్యార్థుల అడ్మిషన్ పత్రాలను నింపి బడిలో చేర్పించారు.అదే విధంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, ఏకరూప దుస్తులను కూడా పంపిణీ చేశారు.పాఠశాల రికార్డులు,రిజిష్టర్లను ను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు జర్పుల దేవసింగ్,విద్యార్థుల వారి తల్లిదండ్రులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంట రుణాలు చెల్లించలేదని 1100మంది రైతులకు లీగల్ నోటీసులు జారీ చేయడం అమానుషం



*కామేపల్లి, జూన్ 13 (ప్రభాతవార్త):*
కామేపల్లి ఎస్‌బిఐ బ్రాంచ్ పరిధిలోని గ్రామాలలో పంట రుణాలు తీసుకున్న రైతులకు బ్యాంకు రుణం చెల్లించలేదని కోర్టు ద్వారా లీగల్ నోటీసులు దాదాపు 1100మంది రైతులకు పంపించడం అమానుషమని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మంగళవారం పొన్నెకల్లులో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో అన్నారు.మీపై చట్టపరమైన లీగల్‌గా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రైతులకు నోటీసులు పంపడం బిఆర్ఎస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అని పేర్కొన్నారు.దశాబ్ది ఉత్సవంలో భాగంగా రైతు ఉత్సవాలు జరుపుకుంటున్న ఈ ప్రభుత్వం రైతులకు లీగల్ నోటీసులు పంపించటం హేయమైన చర్య చేయటం అహంకార ధోరణికి నిదర్శనమని, రూ.లక్ష రుణమాఫీ చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా చేయకపోగా ఈ రోజు వరకు వడ్డీలు చెల్లించలేకపోవడంతో రూ.లక్షల్లో రుణం రైతుల పేరా బ్యాంకులో లోను రైతుల పేర గుది బండలాగా తయారైందన్నారు.మోసపూరిత ప్రకటన చేసి గద్దెనెక్కిన బిఆర్ఎస్ ముఖ్యమంత్రికి బుద్ధి చెప్పాలని కోరారు.ఆ రైతుల పక్షాన మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తాళ్ళగూడెం ఎస్‌బిఐ బ్రాంచ్ ఎదుట వేలాది మంది రైతులతో ధర్నా కార్యక్రమం అనతి కాలంలోనే చేపడతామని ఆయన హెచ్చరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలం: మల్లు

*కనగల్, జూన్ 13 (ప్రభాతవార్త)*
ప్రజా సమస్యల పరిష్కారంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క అన్నారు. భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మంగళవారం కనగల్, చండూరు మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు భారీగా పాదయాత్రలో పాల్గొన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ కెసిఆర్ పాలన తన కుటుంబానికి పరిమితమైనటువంటి పాలన అన్నారు. కెసిఆర్ గత ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు నేటికీ నెరవేర్చలేదన్నారు. నిరంకుశ, నియంతృత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రుణమాఫీ, రూ. 500లకే గ్యాస్ సిలి ండర్, నిరుద్యోగ భృతి, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి తదితర పథకాలను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.




## వైద్య ఆరోగ్య దినోత్సవంను జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, జూన్ 13 (ప్రభాతవార్త):*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14వ తేదీ ఉదయం 10గంటలకు ఖమ్మంలోని రామలీల ఫంక్షన్‌హాల్ నందు జరుగనున్న తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం ఉత్సవాలను జయప్రదం చేయాలని నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్థానిక విలేకరులతో వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి, గౌరవ అతిథులుగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, జిల్లా జాయింట్ కలెక్టర్, మెడికల్ సూపరిండెంట్, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి.మాలతి హాజరౌతారని ఆయన చెప్పారు. ఈ ఉత్సవాలలో ప్రజలు, వైద్య సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేషాద్రిగీత తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా నాగమణి



*నేలకొండపల్లి, జూన్ 13 (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన మహిళ సంక్షేమ దినోత్సవం వేడుకలలో కోనాయిగూడెం గ్రామంకు చెందిన అంగన్‌వాడీ టీచర్ వడ్డమూడి నాగమణి ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా ఎంపికైనారు. ఈ మేరకు మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడుపేటలో గల టిసివిరెడ్డి ఫంక్షన్‌హాల్ నందు జరిగిన మహిళా సంక్షేమ దినోత్సవం వేడుకలలో ఉత్తమ అంగన్‌వాడీ టీచర్ వడ్డమూడి నాగమణికి పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపే ందరరెడ్డి శాలువా కప్పి షీల్డ్ అందచేసి ఘనంగా సన్మానించారు. ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా ఎంపికైన వడ్డమూడి నాగమణిని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

## స్త్రీ నిధి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలికి ఉత్తమ మహిళా అవార్డు



*నాంపల్లి, జూన్ 13 (ప్రభాతవార్త)*
మహిళా సాధికారత కోసం చేసిన సేవలకు గాను ఉత్తమ మహిళా ఉద్యోగిగా స్త్రీ నిధి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఇందిర ఉత్తమ మహిళా అవా ర్డును అందుకున్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మీటింగ్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర సహకార యూని యన్ ఛైర్మన్ రాజవరప్రసాద్‌రావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు స్త్రీ నిధి ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తూ వారి ఆర్థికాభి వృద్ధికి, స్వయం ఉపాధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్య క్రమంలో రాఘవాదేవి, కావేరి, వసుంధర, యాదమ్మ, మంజుల, నాగమణి, సరస్వతి, మౌనిక, మాధవి, రూప, కవిత, పాల్గొన్నారు.

# బాలకార్మిక నిర్మూలన అందరి సామాజిక బాధ్యత

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్



**కొత్తగూడెం లీగల్, జూన్ 13 – ప్రభాతవార్త:**

బాలకార్మిక నిర్మూలన అందరి సామాజిక బాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. జూన్ 12న ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారని, పటిష్టమైన సామాజిక రక్షణ అంతస్తులను స్థాపించడానికి, బాలకార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ అవసరమని అన్నారు. మంగళవారం మార్వాడి సత్రం, నేతాజీ మార్కెట్ ఏరియా కొత్తగూడెంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పేదరికం వల్ల చాలామంది బాలలు బాల కార్మికులుగా మారుతున్నారని న్యాయమూర్తి అన్నారు. ఇటుక బట్టీలో పనిచేసే కార్మికులు పేదరికంతో దినసరి కూలీలు మారుతున్నారని అన్నారు. హమాలీల విజ్ఞప్తి మేరకు వారికి నేతాజీ మార్కెట్ ఏరియాలో ఉన్న షట్టర్‌ను మున్సిపల్ కౌన్సిల్ సహకారంతో ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు వారు విశ్రాంతి తీసుకోవడం కోసం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, 32వ వార్డు కౌన్సిలర్ లీలారాణి, కంభంపాటి దుర్గాప్రసాద్, చాంబర్ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొదుమూరి శ్రీనివాసరావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నిరంజన్‌రావు, త్రీటౌన్ సీఐ అబ్బయ్య, టీపీవో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## సీఐలను బదిలీ చేసిన ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి

**కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:**

విదేశీ టూర్ నుంచి హైదరాబాద్‌కు చేరుకొని విధుల్లో చేరిన మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి పలువురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని కమాండ్ కంట్రోల్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న వినయ్‌కుమార్‌ను పాల్వంచ సీఐగా బదిలీపై నియమించారు. పాల్వంచ టౌన్ సీఐగా పనిచేస్తున్న మడపల్లి నాగరాజును ఐజీపీ కార్యాలయానికి రిపోర్టు చేయాలని చెప్పారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సీసీఆర్‌బీలో పనిచేస్తున్న రమేష్‌ను కొత్తగూడెం టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. కొత్తగూడెం 2టౌన్ సీఐ లావుడ్యా రాజును మహబూబాబాద్ జిల్లా మరిపెడ సర్కిల్ సీఐగా బదిలీ చేశారు. కొత్తగూడెం డీసీఆర్‌బీ పనిచేస్తున్న ఉపేందర్‌రావును డోర్నకల్ సీఐగా బదిలీ చేశారు. జూలూరుపాడు సీఐగా పనిచేస్తున్న వసంత్ కుమార్‌ను ఐజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. మహబూబాబాద్ సీసీఎస్‌గా పనిచేస్తున్న ఇ.శ్రీనివాస్‌ను జూలూరుపాడు సీఐగా బదిలీపై నియమించారు.

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



### - పినపాక నియోజకవర్గం మహిళా సంక్షేమం దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 13:**

మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మహిళ సంక్షేమానికి అనేక రకాల చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పినపాక నియోజకవర్గ మహిళ సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఆడపిల్ల పుట్టినప్పటి నుండి ఆసరా ఫించన్ ఇచ్చే వరకు ప్రతి స్థాయిలో చేయూత ఇస్తూ వారి అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. మహిళలు, యువతుల భద్రత కోసం, ఆర్థిక అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు మాటల్లో కాకుండా చేతల్లో చూపించి స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు సమ ప్రాధాన్యత కల్పించిందన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సీడీపీవోలు జయలక్ష్మి, సీతారాములు, మంగతాయారు, స్పెషల్ ఆఫీసర్ రాం ప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సేవలు విస్తృతం చేయాలి

### -జిల్లా సంక్షేమ శాఖ అధికారి సబిత



**భద్రాచలం, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల అభ్యుదయ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భద్రాచలం స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, భద్రాచలం ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సబిత, జిల్లా కో.ఆపరేటివ్ అధికారి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో నవ్యశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా అంగన్‌వాడీల్లో గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అందుతున్న సేవలపై బొమ్మల రూపంలో తయారుచేసి, కార్యక్రమానికి వచ్చిన అందరికి అంగన్‌వాడీ సేవలపై అవగాహన కలిగే విధంగా ఏర్పాటు చేశారు. ముందుగా చిన్నారులు ఆటపాటలతో నృత్యప్రదర్శన చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి జబిత మాట్లాడుతూ .. రాష్ట్రం ఏర్పాటైన తరువాత అంగన్‌వాడీ వర్కర్‌లను టీచర్‌లుగా మార్చబడిందని, బాలల ఎదుగుదల అంగన్‌వాడీ కేంద్రాల నుండే ప్రారంభమవుతుందని, మిగతా జిల్లాలతో పోలిస్తే భద్రాద్రి జిల్లాలో రక్తహీనత ఎక్కువగా ఉందని ఆమె అన్నారు. ఈ రక్తహీనతను తగ్గించే క్రమంలో అన్ని విధాలుగా ఎంతో మేలు చేసే చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఇలాంటి పూర్వం మన తాత ముత్తాతలు తినేవారని దాని కారణంగ అందరూ ఎంతో ఆరోగ్యంగా ఉండేవారని ఆమె చెప్పారు. తెలంగాణ రాష్ట్ర మహిళా సంక్షేమ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, కరోనా సమయంలో 2 సంవత్సరాలు సైలెంట్ వారియర్స్‌గా పనిచేసి లబ్ధిదారుల ఇంటికే సరుకులు అందించామని ఆమె తెలిపారు. బాల్యం బాగుపడాలంటే అది అంగన్‌వాడీ నుండే సాధ్యమవుతుందని అన్నారు. అంగన్‌వాడీలో సేవలందిస్తున్న అందరూ మరింత కష్టపడి రక్తహీనత లేని జిల్లాగా తీర్చిదిద్దే విధంగా పాటుపడాలని, ప్రతి లబ్ధిదారులకి అంగన్‌వాడీ ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని , ప్రతి గర్భిణీ, బాలింత, చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధతో విధులు నిర్వహించాలని ఆమె కోరారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా కష్టపడిన ప్రతి అధికారికి, సిబ్బంది, పాల్గొన్న అధికారులకు పేరుపేరున ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐసీడీఎస్ సంక్షేమ శాఖ అధికారులు, స్థానిక అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు, టీచర్‌లు, గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
కొణిజర్ల, ఇల్లందు టౌన్
కూసుమంచి, ఏన్కూర్
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364